www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శనివారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 06, ఏప్రిల్ 2024

సంపుటి: 5 సంచిక: 317, పేజీలు: 12, వెల: రూ.5/-



## నేడు తుక్కుగూడలో
# కాంగ్రెస్ జనజాతర

- పదిలక్షల మందితో భారీ సభకు ఏర్పాట్లు
- మరోమారు ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు
- కాంగ్రెస్ పెద్దల సమక్షంలో భారీగా చేరికల ప్లాన్

హైదరాబాద్,ఏప్రిల్5(వెలుతురు): తుక్కుగూడ సభకు కాంగ్రెస్ ముమ్మర ఏర్పాట్లు చేసింది. శనివారం జరిగే జనజాతర సభకు 10లక్షల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జనజాతర సభకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేతో పాటు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారు. తుక్కుగూడ సెంటిమెంట్ ను మరోసారి నమ్మింది కాంగ్రెస్. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే సభ నుంచి ఆరు గ్యారంటీలు ప్రకటించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు అదే సెంటిమెంట్ తో దేశ వ్యాప్తంగా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ క్రమంలో ఏర్పాట్లను మరోమారు మంత్రులు శుక్రవారం పరిశీలించారు. కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరిగిందని, ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రులు సీతక్క, శ్రీదర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు అన్నారు. సమయానికి సభకు చేరుకోవాలని వారు ప్రజలను కోరారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మిగతా.. 2లో

## ప్రభుత్వ అసమర్థతో
# సంక్షోభంలో వ్యవసాయరంగం

- పంటలకు నీరందించడంలో కొరవడిన ముందుచూపు
- మేము సస్యశ్యామలం చేసిన రాష్ట్రం ఆగమైంది
- నాలుగు నెలల్లోనే పాలన అస్తవ్యస్థం
- ఇంతకాలం కొత్త ప్రభుత్వం అని ఆగాం
- మీ వీపులు విమానం మోగించేందుకు సిద్ధంగా ప్రజలు
- రైతుబంధు, రుణమాఫీ, దళితబందు, తులం బంగారం ఏమయ్యాయి
- కరీంనగర్ పర్యటనలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెసిఆర్ విమర్శలు


రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్5(వెలుతురు): కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగానే వ్యవసాయరంగం సంక్షోభంలో పడిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ వైఫల్యమేనని అన్నారు. నాలుగైదు నెలల్లోనే కరీంనగర్ ఏడారి అయ్యిందని అన్నారు.

దళితబందు, రైతు రుణమాఫీ, కళ్యాణలక్ష్మిలో తులం బంగారం వంటి హామీలను నెరవేర్చనందుకు వీరంతా కర్రుకాల్చి వాతలు పెట్టడం ఖాయమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండం అంటున్న వీరికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 'పొలంబాట'లో భాగంగా శుక్రవారం నాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. సాగునీరందక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. అన్నదాతలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజ్యంలో ఉన్నది అసమర్థులు, చవట దద్దమ్మలని విమర్శించారు. రైతుబంధు ఇవ్వకుండా రైతులను అగమాగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మహాలక్ష్మి లేదు.. మన్ను లక్ష్మి లేదు అంతా మోసమని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం తప్పిదాల వల్ల 209 మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన రైతులకు రూ. 25 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పండిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇక నీ డ్రామాలు నడవవని హెచ్చరించారు. కేఆర్ఎంబీ అధికారులు ఏమైనా తమకు బాసులా అని ప్రశ్నించారు. 'ముఖ్యమంత్రి నేనా.. నువ్వా.. నేను వెళ్లగానే..మోటార్లు ఆన్ చేశారు' అని చెప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. డిసెంబర్ 9వ తేదీన మిగతా.. 2లో



# దక్షిణాదిలో సత్తా చాటబోతున్నాం

- కర్నాటకలో 28 స్థానాలు గెల్చుకుంటాం
- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,ఏప్రిల్5(వెలుతురు): ఈ లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణాదిలోని అయిదు రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో సైతం బీజేపీ తన సత్తా చాటుతోందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. దక్షిణాదిలో మొత్తం 130 లోక్‌సభ స్థానాలు ఉన్నాయన్నారు. వాటిలో మెజార్టీ స్థానాలు తమ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకుంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కర్ణాటకలో మొత్తం 28 లోక్‌సభ స్థానాలు గెలుచుకుంటామన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 370 మిగతా.. 2లో




## పదేళ్లలో చేసింది
# ట్రయల్ మాత్రమే

- చేయాల్సింది ఇంకా చాలావుంది
- చురు ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

జయపుర,ఏప్రిల్5(వెలుతురు): భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్యకూటమి పదేళ్లలో చేసిన అభివృద్ధి పనులు 'ట్రయిలర్' మాత్రమేనని, మిగతా.. 2లో



## 25 గ్యారంటీలతో
# కాంగ్రెస్ మేనిఫెస్టో

- ఎన్నికలే లక్ష్యంగా 48 పేజీలతో రూపకల్పన
- ఢిల్లీలో విడుదల చేసిన ఖర్గే, సోనియా, రాహుల్
- పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ
- కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల
- పంటలకు కనీస మద్దతు ధరలు
- వ్యవసాయ పరికరాలపై జిఎస్టీ రద్దు
- మహిళలకు ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు
- దేశవ్యాప్తంగా కులగణన నిర్వహణ
- విద్యారుణాల రద్దుకు నిర్ణయం
- పెట్రోల్,డీజిల్ ధరల తగ్గింపు
- ప్రతి పేద కటుంబానికి ఏటా లక్షనగదు బదిలీ
- యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన
- రిజర్వేషన్లపై 50శాతం పరిమితి తలగింపు
- రైల్వేల ప్రైవేటీకరణ నిలిపవేత..అగ్నిపథ్ రద్దు
- ఎలక్టోరల్ బాండ్స్,పెగాసస్, రఫేల్ అంశాలపై పూర్తి స్థాయి విచారణ

న్యూఢిల్లీ,ఏప్రిల్5 (వెలుతురు): ఈ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాకర్షక మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వచ్చింది. అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని ముందుకు సాగే లక్ష్యంతో ఆకర్శణీయమైన, ఆచరణసాధ్యమైన హామీలను పొందుపర్చిన మేనిఫెస్టోను ప్రకటించింది. ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. 48 పేజీలతో కూడిన మ్యానిఫెస్టోను పార్టీ జాతీయ మిగతా.. 2లో



GeneralNEWS

## నేడు తుక్కుగూడలో కాంగ్రెస్ జనజాతర

**మొదటిపేజీ తరువాయి..**

అసెంబ్లీ సమరం కోసం పూరించిన శంఖారావం.. పోటెత్తిన జనం.. చెప్పిమరీ అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ. అందుకే.. తమకు కలిసొచ్చిన తుక్కుగూడ సెంటిమెంట్‌ను లోక్‌సభ ఎన్నికల్లో కూడా రిపీట్ చేస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఈనెల ఆరున శనివారం సాయంత్రం జరిగే తుక్కుగూడ జనజాతర సభతో హిస్టరీ రిపీట్ చేయాలన్నది రేవంత్ టీమ్ లక్ష్యం. పదిలక్షలమంది జనాన్ని సమీకరించాలన్నది టాగ్గెట్. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి జాతీయ నేతలు హాజరయ్యే సభ కనుక దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ. 70 ఎకరాల్లో సభ, 550 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు? వారం రోజులుగా రూపుదిద్దుకుంటున్న సభా వేదిక.. ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు జరుగుతున్న జన సమీకరణ? ఇవన్నీ కలిసి తుక్కుగూడ సభ తెలంగాణ రాజకీయాల్లో మోస్ట్‌వాంటెడ్‌గా మార్చేశాయ్. వీటన్నికంటే ముఖ్యంగా పాంచ్‌న్యాయ్-పచీస్ గ్యారంటీస్ పేరుతో లాంచనంగా విడుదలైన కాంగ్రెస్ మేనిఫెస్టో తుక్కుగూడ సభావేదిక మీదే జనానికి పరిచయం కాబోతోంది. అందుకే దేశం చూపు తుక్కుగూడ వైపు అంటూ ప్రచారం చేసుకుంటోంది కాంగ్రెస్ పార్టీ. కనీసం 13 ఎంపీ స్థానాలు గెలవాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ.. ఆ మేరకు పార్టీ లీడర్‌షిప్‌ను బలోపేతం చేసుకుంటోంది. గేట్లెత్తేశామని ఓపెన్‌గా చెప్పిమరీ ఆపరేషన్ ఆకర్ష్ షురూ చేస్తోంది. అందుకే తుక్కుగూడ సభను చేరికల సభగా కూడా అంతర్గతంగా ప్రకటించుకుంటోంది. కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలుంటాయని ఇప్పటికే సంకేతాలు కూడా వచ్చేశాయ్. హైకమాండ్ సమక్షంలో పార్టీలో చేర్చుకునేందుకు కొన్నాళ్లుగా ప్రతిపక్ష నేతలకు గాలం వేస్తోంది కాంగ్రెస్ పార్టీ. టచ్‌లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరుపుతూ వస్తోంది టీమ్ ఆఫ్ రేవంత్ రెడ్డి. ఏ పార్టీ నుంచి ఎవరెవరు ఎంతెంతమంది కాంగ్రెస్‌లో చేరతారనే చర్చ కూడా జోరుగా జరుగుతోంది. ఒక్క గులాబీ పార్టీ నుంచే ఏకంగా 12 మంది కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## దక్షిణాదిలో సత్తా చాటబోతున్నాం

**మొదటిపేజీ తరువాయి..**

స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పెట్టుకొందని.. అందులో దక్షిణాదిలో గెలుచే స్థానాలే కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇక 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయినప్పటికీ.. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం విజయం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో జేడీఎస్‌తో పొత్తు పెట్టుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీంతో కర్ణాటకలో తమ స్థానం మరింత బలపడిందన్నారు. అయితే గతంలో తమిళనాడు, కేరళలో అంతగా స్థానాలు గెలుచుకో పోయినప్పటికీ.. ఈ సారి మాత్రం అధిక స్థానాల్లో బీజేపీ గెలుస్తుందన్నారు. అయితే ఎన్ని సీట్లు గెలుచుకుంటామని మాత్రం చెప్పలేమన్నారు. అయితే ఈ లోక్‌సభ ఎన్నికల్లో ప్రతీ రాష్ట్రంలో బీజేపీ స్థానాలను గెలుచుకొంటుం దన్నారు. దక్షిణాదిలో అంటే.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలలో కలిపి మొత్తం 130 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి.

## పదేళ్లలో చేసింది ట్రయల్ మాత్రమే

**మొదటిపేజీ తరువాయి..**

చేయాల్సింది మాత్రం చాలానే ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాజస్థాన్ లోని చురులో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మాట్లాడుతూ, గత పదేళ్లలో సాధించిన ప్రగతి కంటే చేయాల్సింది చాలా ఉందని, ఎన్నో కలలు ఉన్నాయని, దేశాన్ని తాము ముందుకు తీసుకువెళ్తామని భరోసా ఇచ్చారు. ఫిబ్రవరి 26న నేను చురు వచ్చినప్పుడు బాలాకోట్‌లో 'ఎయిర్ స్ట్రైక్' జరిగింది. టెర్రరిస్టులకు మనం గుణపాఠం చెప్పాం. భరతమాతను ఎట్టి పరిస్థితుల్లోనూ తలదించుకోనీయమని ఆ సమయంలో నేను చెప్పడం జరిగింది. భారత్ సర్జికల్ దాడులు, వాయుదాడులు జరిపినప్పుడు కాంగ్రెస్, విపక్ష కూటమి నేతలు ఆధారాలు చూపించమని ప్రశ్నించారు. దేశాన్ని విభజించడం, సైన్యాన్ని అవమానించడమే కాంగ్రెస్ పార్టీ ఐడెంటిటీ అని మోదీ ఎద్దేవా చేశారు. అయోధ్యలో రామమందిరం అంశం విషయంలోనూ మౌనంగా ఉండాలని తమ పార్టీ యూనిట్లకు కాంగ్రెస్ అడ్వయిజరీ జారీ చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. ట్రిపుల్ తలాక్ అంశాన్ని మోదీ ప్రస్తావిస్తూ, ట్రిపుల్ తలాక్ చట్టం రద్దు ముస్లిం సోదరీమణులకు ఎంతో సహాయ పడిందని చెప్పారు. ఎందరో ముస్లిం తల్లులు, సోదరీమణులను ప్రాణాలను కాపడమే కాకుండా ప్రతి ముస్లిం కుటుంబానికి మోదీ రక్షణగా నిలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శుక్రవారంనాడు ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడాన్ని పరోక్షంగా మోదీ ప్రస్తావిస్తూ, బీజేపీ ఏదైతే చెప్పిందో అది చేసి చూపిస్తుందని అన్నారు. ఇతర పార్టీల్లా కాకుండా బీజేపీ కేవలం మేనిఫెస్టో విడుదల చేయడం కాకుండా 'సంకల్ప్ పాత్ర'తో ముందుకు వస్తుందన్నారు. 2019 'సంకల్ప్ పాత్ర'లో ఏవైతే చెప్పామో వాటిలో దాదాపు అన్నింటినీ నెరవేర్చామని మోదీ చెప్పారు. చురు లోక్‌సభ నియోజకవర్గంలో ఈసారి ఆసక్తికరమైన పోటీ నడుస్తోంది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఫీఖ్ మండేలియాపై గెలిచిన బీజేపీ నేత రకుల్ కాశ్వాన్ ఈసారి పార్టీ మారారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఈసారి ఆయన చురు నుంచి పోటీ చేస్తు?న్నారు. బీజేపీ తమ అభ్యర్థిగా దేవేంద్ర ఝఝూరియాను పోటీలోకి దింపిది. ఏప్రిల్ 19న తొలి విడతలో భాగంగా చురులో పోలింగ్ జరుగనుంది.

## ఐపిఎల్ టిక్కెట్ల బ్లాక్ దందా

**హెచ్‌సిఎ తీరుపై దానం ఆగ్రహం : సిఎంకు ఫిర్యాదు చేస్తానని వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్5(వెలుతురు): ఐపీఎల్ టికెట్ల అమ్మకంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంహైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లకు టికెట్స్ దొరకకపోవడం దారుణమన్నారు. ఐపీఎల్ టికెట్లు మొత్తం బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోందన్నారు. వేలాది టికెట్లు బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఉప్పల్ స్టేడియం వద్ద బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. బ్లాక్ మార్కెట్ దందాపై ముఖ్యమంత్రి, స్పోర్ట్స్ మినిస్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తాను డీఎన్ఆర్ అకాడమీని నడుపుతున్నానని.. బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో టికెట్స్ దొరకకపోవడానికి ప్రధాన కారణం హెచ్‌సీఏ అని ఆరోపించారు. హెచ్‌సీఏ కాంప్లమెంటరీ పాస్ బ్లాక్‌లో అమ్ముతోందన్నారు. హెచ్‌సీఏ తీరుపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. హైదరాబాద్ సన్ రైజర్స్ మ్యాచ్‌లో హైదరాబాద్ క్రీడాకారుడు ఉండేలా చూడాలన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ కూడా హైదరాబాద్ క్రీడాకారులు లేకపోవడం దారుణమన్నారు. కిరణ్, సన్ రైజర్స్ ఫ్రాంచజీ మొత్తంపై చర్యలు తీసుకోవాలన్నారు. 10 నిముషాల్లో 45 వేల టికెట్స్ ఎలా అమ్ముడుపోతాయని ప్రశ్నించారు. టికెట్స్ అమ్మకాలు పారదర్శకంగా జరగాలని సూచించారు. వచ్చే మ్యాచ్‌లలో బ్లాక్ టికెట్స్ దందా జరగకుండా చూడాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. చెన్నైలో కూడా టిక్కెట్లు బ్లాకులో అమ్ముతున్నారని మండిపడ్డారు. వేయిరూపాయల టిక్కెట్ పదివేలకు అమ్ముతున్నారని అన్నారు.

## కేసీఆర్‌తోనే రైతులకు స్వర్ణయుగం

**మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్**

మహబూబాబాద్,ఏప్రిల్5(వెలుతురు): కేసీఆర్‌తోనే రైతులకు స్వర్ణయుగం అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గడిచిన పదేళ్లలో కేసీఆర్ రైతును రాజు చేశారని, వ్యవసాయం పండుగ చేశారన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు రైతు బంధు, సమయానికి రైతులకు విత్తనాలు ఎరువులు అందించారని చెప్పారు. మే, జూన్ నెలల్లో 45, 50 అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు కూడా ప్రజలు ఎవరూ బిందెలు పట్టుకుని రాలేదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రైతులకు కరువు తెచ్చిందని పేర్కొన్నారు. రాజకీయాలు ఎన్నికలు ఉన్నప్పుడే మాత్రమే చేయాలని, రైతుల జీవితాలతో కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం 2000 మంది రైతులతో డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలో ఒక రోజు దీక్ష చేయనున్నట్లు తెలిపారు. ఈ దీక్షలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు.

## కవితను ప్రశ్నించనున్న సిబిఐ

**అనుమతించిన ఢిల్లీ కోర్టు**

న్యూఢిల్లీ,ఏప్రిల్5(వెలుతురు): ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు వరుసగా చిక్కులు తప్పడం లేదు. మనీ లాండరింగ్ చేశారంటూ ఈడీ అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఇప్పుడై జైల్లో ఉన్న కవితను ప్రశ్నిస్తామంటూ సీబీఐ రంగంలోకి వచ్చింది. తమకు అనుమతి కావాలని ఢిల్లీ కోర్టులో పిటిషన్ వేసింది. పిటిషన్ ను విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇంటరాగేట్ చేయడానికి లేదా స్టేట్ మెంట్ రికార్డు చేయడానికి అనుమతి కావాలని సీబీఐ ఆ పిటిషన్‌లో పేర్కొంది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. తీహార్ జైల్లోనే కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించనున్నారు.

# 25 గ్యారంటీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో

**మొదటిపేజీ తరువాయి..**

అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో కలిసి విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి అవసరమయ్యే విధంగా పంటకు కనీస మద్దతు ధర నిర్ణయించి దానికి చట్ట భద్రత కల్పిస్తామని ఖర్గే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేసింది. ఎన్నో రోజులుగా ఊరిస్తూ వచ్చిన పార్టీ మొత్తానికి హామీలను ప్రకటించింది. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ పేరుతో ఈ మేనిఫెస్టోని విడుదల చేసింది. మొత్తం 25 హామీలు వెల్లడించింది. సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలు చేర్చింది. దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా 8 కోట్ల కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించింది. రిజర్వేషన్‌లపై ప్రస్తుతం ఉన్న 50శాతం పరిమితిని తొలగిస్తామని హామీ ఇచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని తెలిపింది. వ్యవసాయ పరికరాలకు జీఎస్‌టీ మినహాయింపు ఇస్తామని హామీ ఇచ్చింది. రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించింది. అగ్నివీర్ స్కీమ్‌ని రద్దు చేస్తామని తెలిపింది. మహాలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష నగదు అందిస్తామని హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరకు లీగల్ గ్యారెంటీ కూడా ఈ హామీల జాబితాలో ఉంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని మరో ఆసక్తికర హామీని చేర్చింది. యువకులు, మహిళలతో పాటు రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈ మేనిఫెస్టోని రూపొందించింది కాంగ్రెస్. అన్ని వర్గాలకూ సమన్యాయం జరిగేలా చూస్తామన్న సంకేతమిచ్చేలా పాంచ్ న్యాయ్ పేరిట ఈ హామీలను తయారు చేసింది. యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, హిస్సేదారి న్యాయ్ పేరిట వీటిని ప్రకటించింది. దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ డేటా ఆధారంగా ఆయా వర్గాల సంక్షేమానికి సహకరిస్తామని వెల్లడించింది. రిజర్వేషన్‌లపై ఇప్పటి వరకూ ఉన్న 50 శాతం పరిమితి తొలగిస్తామని స్పష్టం చేసింది. దీంతో షెడ్యూల్ తెగలు,షెడ్యూల్ కులాలకు మేలు జరుగుతుందని వివరించింది. కులగణన తరవాత ఈ 50 శాతం పరిమితిని తొలగించేలా రాజ్యాంగంలో సవరణలు చేస్తామని తెలిపింది. ఆర్థికంగా వెనకబడిన వర్గాలకి చెందిన వాళ్లకి విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని వెల్లడించింది. . ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ ఉద్యోగాల్ని రెగ్యులరైజ్ చేయడాన్ని రద్దు చేస్తామని కాంగ్రెస్ వెల్లడించింది. ఎలక్టోరల్ బాండ్స్‌పై విచారణతో పాటు పెగాసస్, రఫేల్ అంశాలపైనా పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇచ్చింది. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని స్పష్టం చేసింది. పాతపద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేస్తామని వెల్లడించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు వ్యవసాయ పరికరాలపై జీఎస్‌టీని మినహాయిస్తామని హామీ ఇచ్చింది. దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ రద్దు చేస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద రోజుకు రూ. 4 వందలు ఇస్తామని హామీ ఇచ్చారు. మ్యానిఫెస్టోలో సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలను పొందుపరిచారు. ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, సంక్షేమ సూత్రాలపై దీనిని రూపొందించినట్లు మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ చిదంబరం వివరించారు. గత పదేళ్లుగా ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని, అన్నిరంగాల్లో విధ్వంసం జరిగిందని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడారు. మా మేనిఫెస్టోను పేదలకు అంకితం చేస్తున్నాం. దేశ రాజకీయ చరిత్రలో న్యాయ పత్రాలుగా దీనిని ప్రజలు గుర్తుంచుకుంటారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో అందిస్తామన్న ఐదు న్యాయాలు, 25 గ్యారంటీలు దీనిలో ఉన్నాయి. 'యువ న్యాయ్' కింద ప్రతి విద్యావంతుడికి అప్రెంటీస్‌గా పనిచేసే అవకాశం కల్పిస్తాం. దీని కోసం ఒక్కొక్కరిపై రూ.లక్ష వెచ్చిస్తాం. 'మహిళా న్యాయ్' కింద పేద ఇంటి ఆడవారికి ఏటా రూ.లక్ష సాయం చేస్తాం. 'కిసాన్ న్యాయ్' కింద రైతులకు రుణమాఫీ, ఎంఎస్‌పీ చట్టాలకు హామీ ఇస్తున్నాం. 'శ్రామిక్ న్యాయ్' కింద ఉపాధి హామీ పథకంలో కనీసం రూ.400 వేతనం ఇస్తాం. 'హిస్సేదార్ న్యాయ్'లో సామాజిక, ఆర్థిక సమానతల కోసం జాతీయ జనగణన చేపడతాం. ఇది ఎవరికీ వ్యతిరేకంగా కాదు. కేవలం ప్రజల స్థితిగతులపై అవగాహన కోసమే చేపడుతున్నాం. రాష్ట్రాలకు అందాల్సిన నిధులను ఇస్తాం. 'రక్షా న్యాయ్' కింద విదేశీ వ్యవహారాల్లో కూడా మార్పులు తీసుకొస్తాం. మేం చేయగలిగిన అంశాలనే మేనిఫెస్టోలో చేర్చామని అన్నారు. మోదీ హయాంలో ఒక్కటైనా పెద్ద ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చారా..? కేవలం తిట్లు తప్పితే ఆయన పాలనలో మరేమీ వినలేదు. విపక్ష నేతలను జైళ్లలో పెడుతున్నారు. ఎన్నికల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించడంలేదు. మా పార్టీపై రూ.3,500 కోట్ల జరిమానాలు విధించారు. నేడు మాపై జరిగినవి.. రేపు మీడియాపై జరగవచ్చు. దేశ ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు ప్రజలు ఏకమై పోరాడి మోదీని గద్దె దించాలి. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పార్టీ హామీలును వారి వద్దకు చేర్చాలి. అవినీతిపరులను పార్టీలో చేర్చుకొని భాజపా మమ్మల్ని నిందిస్తోంది. ప్రధాని ఇప్పటి వరకు భయపడి మణిపుర్ వెళ్లలేదు.. మా నేత రాహుల్ అక్కడికి వెళ్లారు. భయపడే నేత దేశానికి మంచి చేయలేరని ఖర్గే పేర్కొన్నారు. వర్కింగ్ కమిటీలో పూర్తిస్థాయిలో చర్చించి మేనిఫెస్టోను తయారు చేసినట్లు పార్టీ నేత, దీని కమిటీ ఛైర్మన్ పి.చిదంబరం తెలిపారు. గత పదేళ్లలో అన్ని రకాల న్యాయాలు ప్రజలకు అందలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ సంస్థలను పనిచేయనీయకపోవడం, బలహీన వర్గాల అణచివేత కొనసాగుతోందన్నారు. పార్లమెంట్ వ్యవస్థను కూడా బలహీనపర్చారని ఆరోపించారు. గత పదేళ్లలో దేశానికి జరిగిన నష్టాన్ని పూడ్చేలా మేనిఫెస్టోను సిద్ధం చేసినట్లు తెలిపారు. 'వర్క్, వెల్త్, వెల్ఫేర్'(ఉద్యోగాలు, సంపద, సంక్షేమం)ను ప్రజలకు అందిస్తామన్నారు. యూపీఏ తొలి విడత పాలనలో 8.5 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. గత పదేళ్లలో దేశం 5.9 శాతం మాత్రమే వృద్ధి సాధించిందని గుర్తు చేశారు. యూపీఏ ప్రభుత్వం 24 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చిందని.. 2024లో అధికారం చేపట్టాక మరో 23 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పిస్తామని చిదంబరం పేర్కొన్నారు. మార్చి 15 నాటికి ఉన్న విద్యా రుణాల మొత్తం రద్దు చేస్తాం. ఆ సొమ్మును ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లిస్తుంది. మైనార్టీలకు వస్త్రధారణ, ఆహారం, భాష, పర్సనల్ లాను ఎంచుకొనే హక్కు ఇస్తాం. తప్పుడు వార్తల నియంత్రణకు 1978 నాటి ప్రెస్ కౌన్సిల్ ఇండియా చట్టాన్ని సవరిస్తాం అని వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కూన శ్రీశైలం గౌడ్

**కండువా కప్పి ఆహ్వానించిన దీపాదాస్ మున్షీ**



హైదరాబాద్,ఏప్రిల్5(వెలుతురు): గ్రేటర్ హైదరాబాద్‌లో పుంజుకోవాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ కీలక నేతలను పార్టీలోకి చేర్చుకోవడంపై దృష్టి సారించింది. ఈ క్రమంలోనే బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సిఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ సమక్షంలో పార్టీలో చేరారు. కూన శ్రీశైలం గౌడ్‌కు దీపాదాస్ మున్షీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలు మైనంపల్లి హన్మంతరావు, పట్నం మహేందర్ రెడ్డి తదితరులు కూన శ్రీశైలం ఇంటికి వెళ్లి పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానించిన విషయం తెలిసిందే. 1992 నుంచి యూత్ కాంగ్రెస్‌లో ఉన్న ఆయన 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున కుత్బుల్లాపూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2021లో బిజెపిలో చేరి 2023లో కుత్బుల్లాపూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ టికెట్ ఆశించిన కూన శ్రీశైలంకు పార్టీ మొండి చేయి చూపింది. దీంతో ఆయన కొద్ది రోజులుగా పార్టీపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణపై తన అనుచరులతో సమావేశం నిర్వహించిన ఆయన ఇవాళ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో కనీసం 14 స్థానాల్లోనైనా విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తోంది.

# ప్రభుత్వ అసమర్థతో సంక్షోభంలో వ్యవసాయరంగం

**మొదటిపేజీ తరువాయి..**

మాఫీపై చేసిన సంతకం ఏమైందని నిలదీశారు. కరీంనగర్‌లో మేం జలధారలు సృష్టించి ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించామని.. ఇప్పుడు కేవలం నాలుగైదు నెలల్లోనే ఆ జలధారలు ఎందుకు ఎడారులుగా మారినయని కేసీఆర్ ప్రశ్నించారు.అంతకు ముందు ఆయన బాబూజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. కాళేశ్వరం పూర్తయినందున ఈ జిల్లాలో ఇక నీళ్లకు దోకా ఉండదు, జిల్లాలో నాలుగు సజీవ జలధారలు అమృత ధారలుగా ఉంటయి, నిరంతరం ఈ జిల్లాను కాపాడుతయని చెప్పిన. ఆ సజీవ జలధారలను మేం సృష్టించినం. జిల్లా ప్రజలు వాటి ఫలితాలను అనుభవించిండ్రు' అని కేసీఆర్ తెలిపారు.

గోదావరి మీద నర్మించిన బ్యారేజీలు, అసంపూర్తిగా ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తికావడం, ఎస్సారెస్పీకి నీళ్లు తక్కువైతే కాళేశ్వరం నుంచి నింపుకునే విధంగా పునరుజ్జీవం రావడంతో గోదావరి నది 200 కిలోమీటర్లపాటు నిండు జలాలతో ఉండేది. గత ఐదారేళ్లు ప్రజలు వాటిని ఎలా అనుభవించిండ్రో యావత్ ప్రజానీకానికి తెలుసు' అని కేసీఆర్ అన్నారు. 'ఇన్ని జలధారలు సృష్టించి, నాలుగైదేండ్లు చక్కటి ఫలితాలు లభించి, లక్షల టన్నుల ధాన్యం పండించి, ఎంత కావాలంటే అంత తాగునీరు అనుభవించిన కరీంనగర్

ప్రజలు నాలుగైదు నెలల్లోనే ఏం జరుగుతున్నదో చూస్తున్నరు. ఈ జలధారలు ఎడారులుగా మారిపోయినయ్. నిండు జలాలతో కళకళలాడిన రాష్ట్రంలో ఎందుకు ఈ పరిస్థితులు వచ్చినయ్..? ప్రస్తుతం ప్రభుత్వం తెలివి తక్కువ, అసమర్థ, అవివేక, చవట విధానాలవల్ల, అర్భకత్వం వల్ల ఈ దరిద్రం వచ్చింది. 2014కు ముందు తెలంగాణలో ఏ గోస ఏ ఏడుపు ఏ బాధ, ఏ మంచి నీళ్ల ట్యాంకర్‌లు, ఏ బిందెల కొట్లాటలు, ఏ కాలిపోయిన మోటర్లు కనబడుతుండెనో ఇప్పుడు అదే పరిస్థితి కనబడుతున్నది' అని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో లత్కోర్‌లు రాజ్యం ఏలుతున్నారని ధ్వజమెత్తారు. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువేనని అన్నారు. 15 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై కేసీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఆయనను తన ప్రభుత్వంలో జైల్లో పెట్టాలనుకుంటే పెట్టేవాళ్లమని హెచ్చరించారు. మిడ్ మానేరు కట్ట కొట్టుకుపోవడానికి కోమటిరెడ్డి కంపెనీయే కారణం కాదా అని ప్రశ్నించారు. ఇవాళ ఆ మంత్రి అడ్డం పొడవు మాట్లాడుతున్నారని కేసీఆర్ విరుచుకుపడ్డారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేసీఆర్ మండిపడ్డారు. రైతులు బ్యాంకులకు ఉరుకుండ్రి.. డిసెంబర్ 9 నాడు సంతకం చేస్తా.. 2 లక్షల రుణమాఫీ చేస్తా.. అని రేవంత్ రెడ్డి చెప్పిండు అని కేసీఆర్ గుర్తు చేశారు. ఆ హామీ ఎక్కడికిపోయిందని.. డిసెంబర్ 9న వెళ్లి ఎన్ని రోజులు అయ్యిందని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతుందని.. ఇంకా దాని మీద ఊసే లేనట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.మీ పాగల్ పని వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయమే సంక్షోభానికి గురయ్యే పరిస్థితి వచ్చిందని.. అయినా కూడా రైతు రుణమాఫీ మీద ఉలుకు పలుకు లేదని మండిపడ్డారు. వర్షాకాలం వడ్లు వస్తే దానికి బోనస్ ఇవ్వలేదు. క్వింటాల్‌కు 500 ఇస్తామని చెప్పి ఇయ్యలే. ఇవాళ కొనుగోలు కేంద్రాలు పెట్టినమని చెప్పిండ్రు.. కానీ బోనస్ ఇస్తారా? లేదా? అనేదాని మీద ఉలుకులేదు.. పలుకు లేదు. ఇవ్వకపోతే మిమ్మల్ని వెంటాడుతాం అని హెచ్చరించారు.

ఇదే రిఫరెండం అనుకుని ఓటేయమని మీరే చెప్పిండ్రు కదా.. మీ సంగతేంటో ప్రజలు చూపిస్తారు. బోనస్ ఇవ్వకపోతే.. బోగస్ అని మీకు ఎలా బుద్ధి చెప్పాలో అలా బుద్ధి చెబుతారు. కర్రు కాల్చి వాత పెడతరు.' అని కేసీఆర్ హెచ్చరించారు. బోనస్‌కు ఎలక్షన్ కోడ్ అడ్డురాదని చెప్పారు. రైతులు ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కల్యాణలక్ష్మీకి తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పిండ్రు.. మార్కెట్‌లో ముఖ్యమంత్రికి, మంత్రులకు తులం బంగారం కొందామంటే దొరకట్లేదా? అని ప్రశ్నించారు. గొర్రెల యూనిట్లు ఇస్తారనే ఆశతో యాదవ సోదరులు వందల కోట్లు కట్టి ఉన్నారు.. కానీ



గొర్రెల యూనిట్లు బంద్ చేసిండ్రు. దానిపై మిమ్మల్ని శిక్షించేందుకు యాదవ సోదరులు రెడీగా ఉన్నారని కేసీఆర్ అన్నారు. ' మేం 1.30 లక్షల మందికి దళితబంధు మంజూరు చేశాం. మేం 10 లక్షలు ఇచ్చేవాళ్లం.. మీరు 12 లక్షలు ఇస్తామని అన్నారు. దాని మీద కూడా ఉలుకులేదు పలుకు లేదు. మేం రిలీజ్ చేసిన డబ్బు కూడా ఫ్రీజ్ చేశారు. అని పేర్కొన్నారు. ఇటువంటి మొద్దు నిద్రపోయే సర్కార్‌కు బరతలు పెట్టుకుని వాయించుడే కరెక్ట్ అని దళిత సోదరులకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలకు వచ్చే వీళ్లను నిలదీయాలని పిలుపునిచ్చారు. అన్న వస్త్రాం ఇస్తారని వెళ్తే.. ఉన్న వస్త్రం ఉడుచుకుపోయిందన్నట్టుగా రాష్ట్రంలో పరిస్థితి మారిందన్నారు. 12 లక్షలు ఇస్తారని మీకు ఓటేస్తే.. పాత 10 లక్షలు మంజూరు చేసుడు లేదు.. కొత్త దానిపై ఊసే లేదని మండిపడ్డారు. దళిత పులులు ఎక్కడికక్కడ గర్జించాలి.. కాంగ్రెస్ పార్టీని నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దాదాపు 30 లక్షల పింఛన్లు ఉన్నాయి. మేం 2 వేలు ఇస్తే.. మీరు నాలుగు వేలు ఇస్తామని మాట ఇచ్చిండ్రు. అంటే ఇంట్లో ముసలమ్మ ముసలయ్య ఉంటే ఇద్దరికీ ఇస్తామని చెప్పిండ్రు.

వాళ్లు ఇంకో 30 లక్షల మంది ఉన్నారు. అంటే మీరు ఎంతమందికి ఎగనామం పెట్టిండ్రు. ఒక నెల అయితే 2వేల పింఛన్లు ఇవ్వలేదు. ఇప్పుడు నాలుగు వేలు లేవు.. మన్ను లేవు.. ఇంకా సిగ్గులేకుండా మీ పాలనను రిఫరెండం అని చెబుతారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గలీజ్‌గా మాట్లాడుతున్నాడరని కేసీఆర్ మండి పడ్డారు. ఓ ముఖ్యమంత్రి స్థాయిలో వంద రోజుల్లో 200 మంది రైతులు చనిపోయారని నేను చెబితే.. 48గంటల్లో వివరాలు ఇవ్వండి.. నష్టపరిహారం ఇస్తామన్నారు. కానీ, మేం నాలుగు గంటల్లోనే లిస్ట్‌ను సీఎస్‌కు పంపినం. 209 మంది జాబితా పంపినం. దాని తర్వాత ఐదు, పది జరిగినయ్. ఇప్పటి వరకు ఉలుకూ లేదు పలుకూ లేదు. మీ అసమర్థత వల్ల చనిపోయారు కాబట్టి.. తలా రూ.25లక్షల వెంటనే రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించి.. పరామర్శించాలి. మీకు ఉసురు, పాపం తగులుతుంది. మిమ్మల్ని వదిలిపెట్టమని చెబుతున్నా. పంట కోసం పెట్టుబడి పోయింది. వస్తదనుకున్న పంట పోయింది' అన్నారు. తప్పించుకుందా మనుకుంటే.. మీ వీపులు విమానం మోత మోగిస్తరు ప్రజలు. మిమ్మల్ని వదిలిపెట్టరు. మీ డ్రామాలు వడవవు. మొన్న సూర్యాపేటలో చెప్పిన. నాలుగు మాసాల వరకు నోరు తెరువలేదు. టైమ్ ఇవ్వాలి కొత్త ప్రభుత్వానికి అని మాట్లాడలేదు. వాళ్లు ఎన్ని పిచ్చిపిచ్చి ఆరోపణలు.. పీఆర్ స్టంట్స్.. తొత్తులుగా ఉన్న మీడియాతో అడ్డగోలుగా వార్తలు రాయించి.. ఏం చెప్పినా మేం మాట్లాడలేదు. గంభీరంగా ఉన్నాం. పరిస్థితిని గమనించుకుంటూ ఉన్నాం. మంచిచెడ్డ ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో ఉన్నాం. మేం చెప్పేది ఎండిపోయిన పంటల గురించి. వట్టిగా తమాషకు చెప్పడం లేదు. రైతులే ఫొటోలు ఇచ్చారు. పంటలు భయంకరంగా ఎండిపోయాయి. నేను సూర్యాపేట జిల్లాకు వెళ్తే. అక్కడ జిల్లాకు నీళ్లు కాల్వల్లోకి నీరు వచ్చాయి. తెల్లారే ఫోన్లు వచ్చాయి. మీ బస్‌పోంగనే నీళ్లు వాపస్ పోయినయని. సాగర్‌లో డెడ్‌స్టోరీ మీద 14 టీఎంసీలు ఉన్నయ్. ఎందుకు వాడుతలేరు ? మొత్తం కూలిపోయిందని చెప్పిన కాళేశ్వరం పంపులు ఆన్ చేసి వరద కాలువలోకి నీళ్లు వదులుతరు' అన్నారు. సిగ్గులేకుండా ముఖ్యమంత్రి మాట్లాడుతున్నడు. కేసీఆర్ గారు ముందే చెప్పచ్చుగదా నీళ్లు వదలాలని.. ముఖ్యమంత్రివి నువ్వా? నేనా? నీ ఇంజినీర్లు ఏం చేస్తున్నరు నీ డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుంది.. . ఎందుకు వేల ఎకరాల్లో పంటలు ఎండపెట్టారు ? నాగార్జున సాగర్ కాలువ కొద్దిరోజుల ద్వారా కొద్దిరోజుల ముందు ఇచ్చి ఉంటే.. వేల ఎకరాలు ఒక తడికోసం ఎదురుచూసే పంట బతికేది. వరద కాలువ కింద కూడా 20 రోజుల కిందట వదిలి ఉంటే.. ప్రతి గ్రామంలో వందల ఎకరాల్లో పంట దక్కేది. ఈ పరిస్థితి సమయానికి నీళ్లు వదలక.. ఉన్న వనరులు, వసతులు తెలివితో వాడుకోక.. క్వాలిటీ కరెంటు అందించక.. రైతుబంధు సమయానికి ఇవ్వక.. ప్రజలను వెర్రితిర్రి మాటలతో ప్రజలను గందరగోళానికి గురి చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో వినోద్ కుమార్, గంగుల కమలాకర్, కెటిఆర్, దేశపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## నర్మెటలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు

**నంగునూరు మండలం, వెలుతురు ఏప్రిల్ 05:**
నంగునూరు మండలం నర్మెట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఘనంగా చేశారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి నినాదాలు నివాళులర్పించారు.
అనంతరం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చిట్యాల తిరుపతి మాట్లాడుతూ దేశ స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధానిగా రక్షణ శాఖ మంత్రి బాబు జగ్జీవన్ రామ్ జీవితంస్ఫూర్తిదాయకమన్నారు దేశ స్వతంత్ర సమరయోధుడుగా గొప్ప రాజకీయ వేత్తగా దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.
ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గంధమల్ల కుమార్ కార్యదర్శి గందమల్ల సుధాకర్ ప్రధాన కార్యదర్శి పుర్ర రాజు కోశాధికారి పుర్ర లింగం పాత కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు నర్మెట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతకనీ కనకయ్య కిషన్ సెల్ మండల అధ్యక్షుడు కొమ్మూరి రాజిరెడ్డి వివిధ కుల సంఘాల పెద్ద మనుషులు అంబేద్కర్ సంఘం సభ్యులు యువత తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట బడిపిల్లల కథల పుస్తకావిష్కరణ

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఏప్రిల్05:**
బాలల వికాసానికి బాలసాహిత్యం ఎంతో అవసరం అలాంటి బాలసాహిత్యం బడిపిల్లలు రాయడం అట్టి నీతివంతమైన కథలు పుస్తకరూపంలో రావడం సంతోషమని చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్ అన్నారు. గతంలో సిద్దిపేట జిల్లా బడిపిల్లల కథలు రెండు పుస్తకాలు హైదరాబాద్ లోని దక్కన్ ప్రెస్ లో బాలచెలిమి చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్ ప్రొపెసర్ రఘు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహితలు చొక్కాపు వెంకటరమణ కన్నెగంటి అనసూయ బాలచెలిమి కన్వీనర్



గరిపల్లి అశోక్ సంపాదకులు ఉండ్రాళ్ళ రాజేశం చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది ఈసందర్భంగా వేదకుమార్ మాట్లాడుతూ బడిపిల్లల సాహిత్యం ఎంతగానో బాలల వికాసానికి తోడ్పడుతుందని కల్మషం లేని బాలలు భవిష్యత్ తరాలకు నిర్మాతలని అన్నారు సిద్దిపేట జిల్లాలో బాలసాహిత్య రచనలకు కొదువలేదని బాలసాహిత్య వికాసంలో సిద్దిపేట ముందు నిలుస్తుందన్నారు. సిద్దిపేట బడిపిల్లల కథల పుస్తక సంపాదకులు బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం బాలసాహిత్యంలో చేస్తున్న కృషిని అభినందించారు 54 కథలతో రెండు సిద్దిపేట జిల్లా బడిపిల్లల కథల సంకలనాలు రెండుపుస్తకాలుగా ప్రచురించడం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ రచయితలు టి.వెదాంతసూరి వి.ఆర. శర్మ కృష్ణమూర్తి జానకిరామ్ రామన్ సుదర్శన్ పద్మావతి నీరజ గిరిజ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఎం.డి.జమిలోద్దిన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, 05 ఏప్రిల్, వెలుతురు:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఎం.డి.జమిలోద్దిన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్ మెంట్ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్



సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ వైస్ చైర్మన్ భీమయ్య , మొగడంపల్లీ యం.పి.పి. ప్రియాంక గుండారెడ్డి, జహీరాబాద్ మండలం వైస్ యం.పి.పి. రాములు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముబీన్, మాజీ కౌన్సిలర్లు శేఖర్, అక్తర్ గోరీ, డిసిసి ప్రధాన కార్యదర్శి ధనసిరి. మల్లారెడ్డి, మాజీ ఏ ఏం సి వైస్ చైర్మన్ అక్బర్, అర్షద్ పటేల్, అల్గోల్ మాజీ యంపిటిసి.మల్లారెడ్డి, అల్లీపూర్ సుభాష్ రెడ్డి, అల్లీపూర్ జుబేర్ (మాజీ సర్పంచ్), అనంత నవీన్, హర్షవర్ధన్ రెడ్డి, నాగిరెడ్డి, బర్కత్, జగదీశ్వర్ రెడ్డి, నర్సింహా యాదవ్, నాసేర్, ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లూనవాత్ తండాలో మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**మరిపెడ వెలుతురు న్యూస్:**
మరిపెడ మండలంలోని లూనావత్ తండాలో లూనావత్ కిషన్ గుండెపోటుతో మరణించినారు ఆయన పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్, మాజీ సర్పంచ్ వీరమల్లు, ఉల్లేపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్..



# దొందు..దొందే...

### రాష్ట్రంలో బిఆర్ఎస్‌ని గద్దె దించాం
### కేంద్రంలో బిజెపిని గద్దె దించుతాం
### మల్లురవిని బంపర్ మెజారిటీతో గెలిపించుకుంటాం
### నాగర్ కర్నూల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఇందిరా శోభన్

**కల్వకుర్తి, వెలుతురు ఏప్రిల్ 05:**
ప్రజా వ్యతిరేక పాలన కొనసాగించిన కేసీఆర్ నాయకత్వంలోని గులాబీ పార్టీని రేవంత్ రెడ్డి నాయకత్వంలో గద్దె దించడం జరిగిందని ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని నాగర్ కర్నూల్ పార్లమెంటు కోఆర్డినేటర్ ఇందిరా శోభన్ పేర్కొన్నారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి ని బంపర్ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇందిరా శోభన్ మాట్లాడారు గతంలో నాగర్ కర్నూల్ ఎంపీగా పనిచేసిన మల్లురవి నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలోని ప్రతి గ్రామం తండా వార్డు పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటు పార్టీలకు అతీతంగా ప్రజలందరి మన్ననలు పొందుతూ ఈ ప్రాంత అభివృద్ధిలో క్రియాశీల పాత్ర పోషించడం జరిగిందని తెలిపారు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ముందు నుంచి గొంతెత్తి మాట్లాడిన మల్లు రవిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుండెల్లో పెట్టి చూసుకుంటారని మల్లురవిని ఎంపీగా గెలిపించుకుని పార్లమెంటులో ఈ ప్రాంత ప్రజల గొంతుక వినిపించుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు మల్లు రవికి పోటీగా టిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులు కనీసం పోటీ ఇవ్వరని మల్లు రవికి పోటీ ఇచ్చే శక్తి సామర్థ్యాలు ఆ రెండు పార్టీలోని అభ్యర్థులకు కనీసం లేవని ఇందిరా శోభన్ విశ్వాసం వ్యక్తం చేశారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఈ ప్రాంత ప్రజల బతుకులు బాగుపడతాయని సోనియా గాంధీ నాయకత్వంలోని నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే కెసిఆర్ మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడం జరిగిందని విమర్శించారు రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలోని గులాబీ పార్టీ మరోవైపు కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తూ కార్పొరేట్ శక్తులను సంరక్షించడమే లక్ష్యంగా దశాబ్ద కాలం పాలన కొనసాగించడం జరిగిందని ఇందిరా శోభన్ తెలిపారు మోడీ నాయకత్వంలో దేశం కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు విసిగి వేజారిపోయారని బిజెపి గులాబీ పార్టీ ల పాలనలో పేద ప్రజలకు అన్యాయం తప్ప న్యాయం జరగదని స్పష్టమైందని తెలిపారు దేశ ప్రజలంతా కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ నాయకత్వం వైపు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని రాహుల్ గాంధీ దేశానికి ప్రధానమంత్రి కావాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు 2023 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఓటమి తప్పదని ప్రజల మనోభావాలతో ముడిపడి రాజకీయాలు చేసే తమలాంటి ఎందరో రాజకీయ నాయకులు చెప్పడం జరిగిందని అయితే పదేళ్లు కలిసి పాలన చేసిన కేసీఆర్ మోడీ తెలంగాణ ప్రజల మనోభావాలకు విరుద్ధంగా పాలన సాగించడం జరిగిందని తెలిపారు నీళ్లు నిధులు నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అవగాహన రాయిత్యంతో కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును నిర్మించి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేయడం జరిగిందని ఇందిరా శోభన్ విమర్శించారు వెనుకబడిన పాలమూరు జిల్లాకు ఇటు కేసీఆర్ అటు మోడీ తీవ్ర అన్యాయం



చేయడం జరిగిందని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కుర్చీ వేసుకుని పూర్తి చేస్తానని చెప్పిన కేసీఆర్ మాట తప్పడంతో కేసిఆర్ కుర్చీనే తెలంగాణ సమాజం ఊడ కొట్టడం జరిగిందని తెలిపారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సమగ్ర అభివృద్ధి జరిగి తీరుతుందని సంబంధం వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని తెలిపారు రాష్ట్రంలో ఎవరు ఊహించని విధంగా కేసీఆర్ ను ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మాదిరిగానే కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం నూటికి నూరుపాలు జరిగి తీరుతుందని తెలిపారు ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలోని రెండు పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ బంపర్ మెజార్టీతో గెలవడం ఖాయమని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చల్లా వంశీచంద్రారెడ్డి మల్లూరు రవిలు అత్యంత రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తులు కావడంతో పార్లమెంట్ సాక్షిగా పాలమూరు జిల్లా ప్రజల గొంతుక వినిపించేందుకు ఇరువురు నేతలను పాలమూరు జిల్లా ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించుకునేందుకు సంసిద్ధంగా ఉన్నారని ఇందిరా శోభన్ తెలిపారు నేడు తుక్కుగూడలో నిర్వహించనున్న బహిరంగ సభకు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా 25 వేలకు పైగా కార్యకర్తలు తరలి రానున్నట్లు ఇందిరా శోభన్ తెలిపారు కూడా సభకు జన సమీకరణ కోసం గ్రామాలకు వెళ్తే ప్రతి గ్రామం నుంచి తాము అధిక సంఖ్యలో తరలివస్తామని కార్యకర్తలు ప్రజలు మూకుమ్మడిగా స్వతంత్రంగా తరలివస్తున్నారని తెలిపారు నల్లముల ప్రాంతానికి చెందిన ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతుబిడ్డ రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఈ ప్రాంత ప్రజలందరికీ గర్వకారణమని దశాబ్దాలుగా వలస జీవితాలకి పరిమితమైన కరువు జిల్లా ఉమ్మడి పాలమూరు జిల్లా అన్ని రంగాల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమగ్ర అభివృద్ధి చెందడం ఖాయమని ఇందిరా శోభన్ విశ్వాసం వ్యక్తం చేశారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేసి ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ అభ్యర్థి మల్లురవిని చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతి ఇవ్వాలని తెలిపారు కెసిఆర్ పాలనలో తెలంగాణ జాతి దశాబ్దాల పాటు వెనుకపాటుకు గురైందని కుటుంబ పాలనతో తెలంగాణ జాతి వినాశనానికి కేసీఆర్ పాలన దారి తీయడం జరిగిందని తెలిపారు కాళేశ్వరం ప్రాజెక్టుతో కేసీఆర్ ప్రశ్నాపత్రాల లీకేజీ తో కేటీఆర్ లిక్కర్ స్కాంతో కవిత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు టిఆర్ఎస్ పార్టీలో పార్లమెంట్ ఎన్నికల నాటికి నేతలే కాకుండా కనీసం కార్యకర్తలు కూడా మిగిలే పరిస్థితి లేదని సంబంధం వర్గాలకు మేలు చేసే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆ పార్టీ నేతలంతా సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ పార్టీ పోటీలోనే లేదని బిజెపి కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉందని తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకున్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి అభ్యర్థులను తుక్కుతుక్కుగా ఓడించేందుకు తుక్కుగూడ సభ పునాది వేయనున్నట్లు ఇందిరా శోభనం తెలిపారు విలేకరుల సమావేశంలో కల్వకుర్తి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ కాయితి విజయ్ కుమార్ రెడ్డి భూపతిరెడ్డి బృంగి ఆనంద్ కుమార్ సంజీవ్ యాదవ్ వెంకటేష్ గౌడ్ మట్ట వెంకటయ్య గౌడ్ రామస్వామి శివకుమార్ అలీ సంతు యాదవ్ శ్రీకాంత్ ముదిరాజ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో రాగల రెండురోజులు వడగాలులు


### వాతావరణ శాఖ హెచ్చరిక

**హైదరాబాద్ ఏప్రిల్ 5 (వెలుతురు న్యూస్):**
హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో రాగల రెండురోజులు వడగాలులు వచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అదే సమయంలో ఎండల తీవ్రత సైతం రెండు, మూడు డిగ్రీలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో ఎండలు 43డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయని.. ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటలకు ప్రజలు బయటకు రావొద్దని హెచ్చరించింది. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే జాగ్రత్తలు తీసుకోవాలని.. ఎల్లుండి తర్వాత ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ వడగాలులు వీస్తాయని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వేడి, తేమతో కూడిన పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని చెప్పింది. 9న ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది. ఇదిలా ఉండగా.. శుక్రవారం నల్గొండ జిల్లాలోని ఇబ్రహీంపేటలో 43.5, కనగల్‌లో 43.4, మాడుగులపల్లిలో 43.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ వివరించింది.

## సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రాం

### బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్

**జడ్చర్ల ఏప్రిల్ 5(వెలుతురు న్యూస్):**
బాబు జగ్జీవన్ రాం 116జయంతి ని పురస్కరించుకొని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తి బాబు జగ్జీవన్ రాం అని అన్నారు.అతను బాబూజీగా ప్రసిద్ధుడని, భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించి దేశానికి సేవలందించిన కొత్త నాయకుడని పేర్కొన్నారు.1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించారు .1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలోబీసీసేన మండల అధ్యక్షులు నిరంజన్, సామజిక వేత్తగోనెలా



రాధాకృష్ణ, బీసీసేన మండల ప్రధాన కార్యదర్శి గౌడుగునర్సిములు, బీంరాజ్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి తరం న్యూస్ రీడర్‌గా శాంతి స్వరూప్ మరణం పట్ల ముఖ్యమంత్రి సంతాపం

**హైదరాబాద్ ఏప్రిల్ 5 (వెలుతురు న్యూస్):**
తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. తెలుగు వార్తలు చదివిన తొలి తరం న్యూస్ రీడర్‌గా శాంతి స్వరూప్ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితులు. రెండు రోజుల క్రితం గుండెపోటుతో యశోదా ఆస్పత్రిలో చేరిన శాంతిస్వరూప్ చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. 1983 నుంచి 2011లో పదవీ విరమణ చేసేంత వరకు ఆయన సుదీర్ఘ కాలం పాటు దూరదర్శన్‌లో పని చేశారు.



ఆయన అందించిన సేవలు తెలుగు మీడియా రంగంలో చిరస్మరణీయమని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శాంతి స్వరూప్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి


## LOST SHARE CERTIFICATES

This is to inform the public that I, CH Sandhya Rani residing at Plot no 23 & 24, PGR Elite, Flat no 202, Upparpally, Hyderguda, Krishna Nagar Rajender Nagar, R R Dist - 500048 TS I have lost the original share certificates registered under the name of my husband, Late CH Venkateshwara Rao, bearing certificate numbers 10609964, 5090094, 62501325, 58689143, 67039454 for shares in Reliance Industries.

I hereby declare that all efforts to locate the said share certificates have been exhausted, and I am applying for their reissue. Any person or entity having any claim or objection regarding the said share certificates is hereby requested to contact me or the registrar of the company.

This notice is published in compliance with the relevant regulations and to protect my ownership rights to the aforementioned shares.

Name :CH Sandhya Rani
Plot no 23 & 24, PGR Elite, FNo. 202,
Upparpally, Hyderguda, Krishna Nagar
Rajender Nagar, RR- 500048 TS
Cont : 9014151234

# సంపాదకీయం..

## బిఆర్ఎస్ నేతల గారడీ విద్య !

రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కొలువుదీరి..సరిగ్గా నాలుగు నెలలు మాత్రమే అయ్యింది. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ..తండ్రీకొడుకులు, అల్లుడు పాఠం అందుకున్నారు. చేనేతలకు బకాయిలు చెల్లించకుండా దస్త్రం పడేసిన కెటిఆర్ లేఖలు గుప్పిస్తున్నారు. చేనేతలపై రాజకీయ కక్షకు దిగారని వలపోస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో ఓ పరిశ్రమలో అగ్నిప్రమాదం ఏర్పడితే దానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమట. మేడిగడ్డ కుంగితే మాత్రం..కుంగితే తప్పేంది అంటారు. ఇట్లాంటివి ఎన్నో కుంగాయి అట. పళ్లు ఒక్కటి ఊడిపోతే అన్నీ పీక్కోలేము కదా అని కెసిఆర్ అంటాడు. ఫోన్ ట్యాపింగ్ విచారణ జరుగుతుంటే..2004 నుంచే జరుగుతోంది...దీనిపైనా విచారణ చేయాలంటారు కెటిఆర్. కానీ ఫోన్ ట్యాపింగ్ పై మాత్రం తప్పును ఒప్పుకోవడం లేదు. పదేళ్లపాటు తెలంగాణను అడ్డంగా దోచుకుని, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ నేతలకు తమ పాపాలను కప్పిపుచ్చుకోవడమెలా అన్న ధ్యాసలో ఉన్నారు. అందుకు ప్రజల దృష్టిని మళ్లించే టక్కుటమార గారడీ విద్యలన్నీ ప్రదర్శిస్తున్నారు. లేఖలు రాయడం, నిందలు వేయడం, విమర్శలు చేయడం వంటి విద్యలను ప్రదర్శిస్తున్నారు. ఇక నేనే తెలంగాణ తెచ్చానని బీరాలు పలికిన కెసిఆర్ రైతుల కోసం అంటూ రాజకీయ యాత్రలకు దిగారు. ఈ మధ్య నల్లగొండ జిల్లాలో పర్యటించారు. తాజాగా కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగానే నీళ్లను సక్రంగా ఇవ్వడం లేదని , కరెంట్ సరిగా రావడం లేదని పాపం నోరెళ్లబెడుతున్నారు. గ్రామాలకు వెళితే ప్రజలు ఏమనుకుంటున్నారో ఈ కుటుంబ సభ్యులు తెలుసుకోవడం లేదు. పార్టీలో ఒక్కొక్కరే జారుకుంటున్నా..ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. పార్టీ కార్యాలయానికి వాస్తు సరిచేస్తే చాలని భావిస్తున్నారు. ఇలా తిరోగమన చర్యలతో పదేళ్లపాటు తెలంగాణలో రాజ్యం ఏలారు. ఇప్పుడు విమర్శలతో ఎదురుదాడి చేస్తున్నారు. అసమర్థతతో, అక్రమాలు, అభివృద్ధి పేరుతో అడ్డగోలు అప్పులతో, అణచివేతలతో పాలన చేసిన కేసీఆర్ పదేళ్ళ అధికారంలో ఒక్కనాడు కూడా ప్రజలను కలవలేదు. ప్రజలు విసిగిపోయి అధికారం నుంచి దింపేస్తే, ఇప్పుడు బయటకొచ్చి దొంగ ఏడుపులు ఏడుస్తున్నారు. నా ప్రజలెక్కడ అని వలపోస్తు న్నారు. నా రైతులు అంటూ నానా కంగారు పడుతున్నారు. అంతేనా అంటే పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణమంటూ రైతులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలను మొదలు పెట్టారు. రుణమాఫీ చేయలేదని అంటున్నారు. రైతుబంధు జమ కాలేదని అంటున్నారు. అయితే ఇవన్నీ దొంగ ఏడుపులని ప్రజలకు తెలియదని అనుకుంటున్నారు కాబోలు. కెసిఆర్‌ను నమ్మి ప్రజలు మళ్లీ ఆయనకు ఓట్లేస్తారని భ్రమపడుతున్నారు. మరోసారి మోసపుచ్చేందుకు ప్రయత్నిస్తున్న కేసీఆర్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కర్రుకాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కెసిఆర్ పాలనలో రైతుల ఆత్మహత్యలే జరగలేదని కేటిఆర్,హరీష్ రావులు గొప్పలు చెప్పుకుంటున్నారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు జీరో అని కేసీఆర్ చెప్పారు. కానీ వాస్తవాలను ఎప్పటికప్పుడు పత్రికలు ప్రచురించాయి. ఏ జిల్లాకు వెళ్లినా రైతుల ఆత్మహత్యలు కనిపించాయి. వారికి రైతుబీమా వచ్చింది. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యల గురించిన ఎన్‌సీఆర్‌బీ రికార్డులను బయటపెట్టారు. రైతులు చనిపోకపోతే రైతు బీమా డబ్బులు ఎందుకు ఇచ్చారని ఆనాడు పిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి పదేపదే ప్రశ్నిస్తూ వచ్చారు. ఇప్పుడు 200మందికి పైగా రైతులు చనిపోయారని పాపం కన్నీళ్లు పెట్టుకుంటున్న కెసిఆర్... ఆనాటి నుంచి రైతుల ఆత్మహత్యలపై లెక్కలు తీయాలని ఎందుకు అడగడం లేదు. వరి వేస్తే ఉరి అని ఆగం చేసింది కేసీఆర్ సర్కారు. వరి కొనుగోలులో తరుగు పేరు మీద రైస్ మిల్లర్లు దోచుకుంటున్నా నోరు మెదపలేదు. రుణమాఫీ ఏక కాలం అని చెప్పి పది
సంవత్సరాలు కాలయాపన చేస్తే మీరు ఇచ్చిన పైసలు వడ్డీకే సరిపోయినవి, ఖాతాలు మొండి బకాయిల కింద పడ్డవి. రైతన్నకు బ్యాంకర్లు నోటీస్లు ఇస్తున్నారు. రైతుల పట్ల, ప్రజల పట్ల ఇంత కర్కశంగా ప్రవర్తించిన కెసిఆర్ ఇప్పుడు ఎన్నికల కోసం రైతుల గురించి మాట్లాడటం సిగ్గుచేటు. బలవంతంగా మల్లన్న సాగర్ కింద భూములు లాక్కుంటే ఆందోళన చేస్తే లాఠీలతో కొట్టించి జైల్లో పెట్టించారు. రైతుల పేరుతో రాజకీయం చేయడం కెసిఆర్‌కు మాత్రమే చెల్లుతుంది. లక్ష కోట్ల అప్పు చేసి కాళేశ్వరం కడితే, మూడేండ్లు కూడా గడువకముందే కుంగిపోయినా సోయిరాలేదు. పొలాలు ఎండిపోయి రైతులు దైన్యంగా ఉంటే కరువు పరిస్థితులను వివరించి వారికి ధైర్యం చెప్పాల్సింది పోయి రాజకీయాలు చేయడం సిగ్గుచేటు కాక మరేమంటారో దొరగారు సెలవియ్యాలి. తన తప్పులను, ప్రకృతి వైపరీత్యాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మీద నెట్టివేసి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కేసీఆర్, ఆయన కుటుంబం చేయని ప్రయత్నం లేదు. ఆడని అబద్దం లేదు. మేడిగడ్డలో నీళ్లు స్టోర్ చేయొచ్చు అని, ఎత్తిపోయొచ్చు అని చెబుతున్న కేసీఆర్ మరి తాను అధికారంలో ఉన్నప్పుడు గేట్లు ఎత్తి 27 టీఎంసీల నీటిని బ్యారేజీ నుంచి ఎందుకు వదిలేశాడో, నీళ్లు ఎందుకు ఎత్తిపోయలేదో రైతులకు సమాధానం చెప్పాలి. మీరు అధికారంలో ఉండగానే వర్షాకాలం వచ్చిపోయింది. కాళేశ్వరం, మేడిగడ్డ మీ హయాంలోనే కుంగింది. మరి గత డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కరువు ఎలా తెచ్చిందో వేలపుస్తకాలు చదివిన అపరమేధావి వివరిస్తే ప్రజలు కూడా జ్ఞానోదయులు అవుతారు. రాజకీయ అస్తిత్వం కోసమే తన ఆరాటం అని ప్రజలకు తెలియదని అనుకుంటే పొరపాటు. బిఆర్ఎస్ పార్టీ నేతలు ముందు రైతన్నకు క్షమాపణ చెప్పాలి. కాళేశ్వరం కుంగితేనే నీరు కిందికి వదిలామని చెప్పాలి. గత వర్షాకాలంలో సరిగా వర్షాలు పడలేదని చెప్పాలి. కరువుకు కారణం కాంగ్రెస్ కాదు తామే అని చెప్పాలి. గత పదేళ్ల పాపాలను ధైర్యంగా ఒప్పుకోవాలి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిజాలు చెప్పాలి. ఎక్కడెక్కడ ఎవరిదగ్గర ఎంతగా పిండారో చెప్పాలి. ఎంతగా అధికార దుర్వినియోగం జరిగిందో చెప్పాలి. లిక్కర్ కేసులో నోరు విప్పాలి. చేసిన పాపాలన్నింటికి ప్రజలను బహిరంగ క్షమాపణలు కోరాలి. అప్పుడే వారి నిజాయితీని నమ్ముతారు. లేకుంటే మరోమారు ప్రజలు ఆదరించకపోతారా అనుకుంటే..ప్రజలు అంత త్వరగా నమ్మి పోసపోరని గుర్తించాలి.

# అందరిదృష్టి పెద్దపల్లిపైనే

పెద్దపల్లి పార్లమెంట్‌లో త్రిముఖ పోరు సాగుతోంది. గత ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బిజెపిలో చేరారు. దీంతో ఇక్కడ మాజీమంత్రి కొప్పులకు బిఆర్ఎస్ టిక్కెట్ కేటాయించింది. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే వివేక తనయుడు గడ్డం వంశీకృష్ణ బరిలో ఉన్నారు. సమయం దగ్గర పడుతున్న కొద్దీ ప్రచారంలో వేడి అందుకుంది. గెలుపుపై ఎవరిధీమా వారు వ్యకం చేసుకుంటూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అందరూ కాంగ్రెస్ ఎంఎల్ఎలే ఉన్నారు. అయినప్పటికీ అక్కడ హోరాహోరీ పోరు కొనసాగనుంది. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, బిఆర్ఎస్ నుండి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బిజెపి నుండి గోమాస శ్రీనివాస్ బరిలో నిలిచారు. వంశీకృష్ణ రాజకీయ కుటుంబం నుండి వచ్చినప్పటికీ బరిలో నిలిచిన ప్రధాన పార్టీల వారితో పోల్చితే రాజకీయ అనుభవం మాత్రం తక్కువే. ప్రధాని మోడీ చేసిన అభివృద్ధిని కళ్ళముందే కనబడుతోందని, అందులో భాగమే ఎరువుల ఫ్యాక్టరీ అని చెప్పుకుంటూ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ తన ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఈ ఎన్నికలలో అధికార భరోసా ఒకరిది, సెంట్ మెంట్‌పై మరొకరు, సానుభూతి పవనాలపై ఇంకొకరు గెలుస్తామంటూ ఎవరి ధీమా వారే వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉంది మా పార్టే..అందరి అండదండలతో భారీ మెజార్టీతో గెలిచి తీరుతా'నని కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ చెప్పుకుంటూ ముందుకు సాగుతున్నారు. మాలలకే కాంగ్రెస్ పెద్దపీట వేస్తుందని ..పెద్దపల్లి సీటు మార్చి మాదిగలకు ఇవ్వాలని ఇటీవలే ధర్నా చేశారు. లేకుంటే మాదిగల ఓట్లు కాంగ్రెస్‌కు పడవని అధిష్ఠానానికి తేల్చిచెప్పారు. మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు, వంశీ కృష్ణను అందరి సహకారంతో మంచి మెజార్టీతో గెలిపించుకుంటామని అంటున్నారు. బిఆర్ఎస్ నుండి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్




బరిలో నిలిచారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి నుంచి పోటీ చేసిన ఆయన ఓటమి చెందారు. కార్మిక లీడర్ అయినా..ఈశ్వర్‌కు పెద్దపల్లి జిల్లాపై మంచి పట్టున్న ..పట్టుకొని ఉంటున్న వ్యక్తిగా పేరుంది. కోల్ బెల్ట్ ఏరియాలో అందరివాడుగా ముద్రపడిన మంచి రాజకీయ నేత..ఎవరి మనసు నొప్పించకుండా మెప్పించేవారని ఆ ప్రాంత ప్రజల్లో పేరుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారని ఆయనపై సానుభూతి పవనాలు వీస్తున్నాయని అందరి నోటా అదే మాట. బొగ్గు గణీని ప్రాంతాలైన గోదావరిఖని, బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ సెగ్మెంట్లలో కార్మిక లోకమంతా ఈశ్వర్‌కు మద్దతుగా నిలుస్తుందని, ధర్మపురిలో కూడా పూర్తిగా సానుభూతి ఉంటుందని రాజీకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఒకే కుటుంబంలో ఇప్పటికే ఇద్దరు వ్యక్తులు ఎమ్మెల్యేలుగా ఉన్నారని, తనకు ఎంపిగా అవకాశం ఇవ్వాలని కొప్పుల ప్రచారాస్త్రంగా మలిచి ముమ్మరంగా తిరుగుతున్నారు. బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గతంలో పెద్దపల్లి పార్లమెంట్ నుండి పోటీపడ్డారు. దేశంలో మోడీ గాలీ వీస్తోందని ధీమాతో ఉన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రజలతో మమేకం అవుతూనే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ ముందుకు సాగుతున్నారు.

# రైతుల ఆదాయం రెట్టింపు కాలేదేం

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధాని మోడీ గత పదేళ్లలో ఏనాడు వ్యవసాయరంగ అభివృద్ధి గురించి చర్చించలేదు. సాగునీటి తరలింపు, ధాన్యం దిగుబుల పెంపు, ధాన్యం కొనుగోళ్లు, దిగుమతులపై ఆంక్షల విషయంలో స్పష్టమైన విధానం అవలంబించడం లేదు. రైతులు కడుపుమండి రోడ్డెక్కితే మాత్రం లాఠీలతో అణచివేయించారు. నల్ల చట్టాలను వెనక్కు తీసుకోవాలని, ఎంఎస్పీకి చట్టబద్ధత కల్పించాలని రైతన్నలు దేశం నడిబొడ్డున రోడ్డు ఎక్కితే వారిని తీవ్రవాదులనీ, దేశద్రోహులనీ అవమానించి, పిట్టల్లా కాల్చి చంపిన ఘటనలు మరవలేం. రైతు ఆందోళనల సమయంలో కనీసం 500 మంది రైతులు చనిపోయారని గణాంకాలు ఘోషిస్తున్నాయి. రైతులు ఆందోళన చేస్తుంటే మాట్లాడకుండా దాటవేయడం, వారు ప్రేరేపిత ఆందోళను చేస్తున్నారని చెప్పడం సరికాదు. ఢిల్లీలో వారిని అడ్డుకునేందుకు ముళ్ల కంచెలు వేయాల్సిన అసవరం లేకుండా చేయలేకపోయారు. మద్దతు ధరలు దక్కుతాయన్న భరోసా కల్పించలేదు. యూపీఏ హయాంలో ఉన్న నేషనల్ అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనగా 2016లో కేంద్రప్రభుత్వం మార్చింది. అప్పటి తెలంగాణ ప్రభుత్వం 2016 నుంచి 2020 వరకూ ఈ స్కీమ్‌ను రాష్ట్రంలో అమలు చేసింది. ఆ తర్వాత అమలు చేయడం ఆపేసినా, బీజేపీ ఎందుకు ప్రశ్నించలేదో, అప్పుడే ఎందుకు సత్యాగ్రహ దీక్షలు చేయలేదో ఆ పార్టీ నాయకులు రైతులకు సమాధానం చెప్పాలి. కరువు నష్టం కూడా అంతే. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుగా ఒకరిపై ఒకరు నెపం వేసుకొని కాలం గడుపుతూ అన్నదాతను మోసం చేసారు. పండిన పంటకు మద్దతు ధరలు దక్కడం లేదు. నోట్ల రద్దు మొదలు జిఎస్టీ, సాగుచట్టాలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు, కార్పోరేట్లకు ఊడిగం, కరోనా కష్టాల్లో ఆర్థిక మందగమనం వంటి అనేకానేక చర్యల కారణంగా దేశం భారీ మూల్యం చెల్లించుకుంది. బిజెపిలో తన మాటకు ఎదురులేకుండా చేసుకున్న మోడీ నిర్ణయాల కారణంగా సామాన్య, మధ్య తరగతి ప్రజలు విలవిల్లాడి పోతున్నారు. అయినా ఇవేవీ ఆయన పెద్దగా పట్టించుకోవడం లేదు. చాయ్‌వాలాను అంటూ ప్రజలను నమ్మించి గొంతు కోసిన నేతగా ప్రజల ముందు నిలిచారు. బిజెపికి ఉన్న మంచి అనే ముసుగును వేసుకున్న నియంతగా మోడీ అవతరించారు. కార్పోరేట్లకు ఊడిగం చేస్తున్నారు. కొత్త వ్యవసాయ బిల్లులు ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం దేశంలో రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్న చిత్తశుద్ధిని ఏమాత్రం ప్రదర్శించలేదు. సరికదా ఆందోళన చేస్తున్న అన్నదాతల గురించి పట్టించుకోలేదు. కనీసం వారి మాటలకు విలువ ఇవ్వలేదు. కార్పేరేట్ రంగాన్ని సంతృప్తి పరిచి వారికి నూతనావకాశాలు కల్పించాలన్న లక్ష్యం తప్ప ఎక్కడా రెట్టింపు చేస్తాయని భావించి ఉంటే వాటిపై విస్తృతంగా చర్చించేవారు. ఈ చట్టాలు ఎలా మంచి చేస్తాయో చెప్పలేదు. సాగుచట్టాలు తెచ్చే ముందు చట్టాలపై రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడడం కానీ, వారి అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకోవడం కానీ చేయలేదు. ఈ బిల్లులను



రైతులు వారి ప్రయోజనాల గురించి మాట్లాడలేదు. వ్యవసాయాన్ని పండగచేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామన్న మాటలు సాగుచట్టాలతో బూటకమని తేలిపోయింది. ప్రజల ఉద్యమంలో కొట్టుకుపోతామన్న భయంతోనే వాటిని రద్దు చేశారని భావించాలి. సాగుచట్టాలు రైతుల భవిష్యత్‌ను అంధకారంలో పడవేస్తాయని, కార్పొరేట్ల దయా దాక్షిణ్యాలపై వారు ఆధారపడే పరిస్థితి కల్పిస్తాయని వ్యవసాయరంగ నిపుణులు హెచ్చరించినా పట్టించు కోలేదు. రైతుల జీవితాల్లో సమూల మార్పులు తీసుకువచ్చి నిజంగా వారి ఆదాయాన్ని ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం దేశంలో రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్న చిత్తశుద్ధిని ప్రదర్శించ లేదని తేలిపో యింది. కార్పేరేట్ రంగాన్ని సంతృప్తి పరిచి వారికి నూతనావకాశాలు కల్పించాలన్న ప్రేమను మాత్రమే ప్రకటించింది. తన వైఫల్యాల నుంచి చేతులు దులుపుకునే ప్రయత్నంలో భాగంగా మోడీ సాగుచట్టాలను రద్దు చేశారు. రైతులు సాధించిన అతిపెద్ద విజయంగా ఇది భారతదేశ చరిత్రలో నిలిచిపోతుంది. అయినా రైతుల గురించి నేటికీ చర్చించడం లేదు. ఎలా చేస్తే వ్యవసాయరంగం గట్టెక్కుతుందో ఆలోచనచేయడం లేదు.

# తుక్కుగూడ సభకు అగ్రనేతలు

అసెంబ్లీ ఎన్నికల సమరాన్ని ఏ వేదిక నుంచి ప్రారంభించిందో.. అదే వేదిక నుంచి లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. బిఆర్ఎస్, బిజెపిలను తుంగలో తొక్కి తమ ప్రాబల్యం చాటుకోవడంతో పాటు, అత్యధిక పార్లమెంట్ సీట్లు లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. వివిధ పథకాలతో ఇప్పటికే ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న కాంగ్రెస్ శనివారం నాటి తుక్కుగూడ సభతో చరిత్ర సృష్టించాలని చూస్తోంది. జనజాతర సభ మోత మోగిస్తామని కాంగ్రెస్ అగ్రనేతలు ఢంకాబజాయించి చెబుతున్నారు. సభను విజయవంతం చేసేందుకు సిఎంతో సహా మంత్రులంతా రోజూ సందరిశించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం జరిగే సభకు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గే, వేణుగోపాల్ తదితరులు హాజరు కాబోతున్నారు. పార్టీ మేనిఫెస్టోను ఇక్కడే విడుదల చేయబోతున్నారు. మరోవైపు తుక్కుగూడను సెంటిమెంట్‌గా భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ నుంచే ఎన్నికల సమరాన్ని ప్రారంభించి విజయం సాధించడంతో.. ఇప్పుడు ఈ జనజాతర సభతో చరిత్ర సృష్టించాలని అనుకుటున్నారు. మరోవైపు తుక్కుగూడ సభ తర్వాత కాంగ్రెస్ మరింత దూకుడుగా ముందుకెళ్తుందని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నారు.

టిక్కెట్ల కేటాయింపులో కొంత జాప్యం, ఒడిదుడుకులు, పోటీ చేసే అభ్యర్థులు లేకుండా పోవడం వంటి సమస్యలు ఉన్నా సత్తా చాటాలని సిఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. పిసిసి చీఫ్‌గా, తెలంగా సిఎంగా ఆయనకు ఇది తొలి పరీక్షగా చెప్పుకోవాలి. మొత్తంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి రెడీ అవుతోంది. అసెంబ్లీ ఎన్నికలు ఇచ్చిన ఉత్సాహంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ భారీ విజయం సాధించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోంది. ఈ మేరకు ఏప్రిల్ 6వ తేదీ శనివారం నాడు హైదరాబాద్ శివారులోని తుక్కుగూడలో జనజాతర పేరుతో భారీ బహిరంగ నిర్వహించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సభకి అగ్రనేతలు హాజరకానుండటంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో పట్టణాలు, నగరాల నుంచి ప్రజలను పెద్ద ఎత్తున తరలించడానికి ఏర్పాట్లు చేసుకుంటు న్నారు. కనీసం పది లక్షల మంది జనజాతరకు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలోనే సభ ప్రాంగణాన్ని సందర్శించి




జనజాతర బహిరంగ సభ జరగనుంది. వాహనాల పార్కింగ్‌కు సుమారు 300 ఎకరాల స్థలాన్ని కేటాయించారు.

ఈ సభకు ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు అన్నిగ్రామాలు, ఏర్పాట్లను పరిశీలించారు. ఎంత పెద్ద మొత్తంలో ప్రజలు తరలివచ్చినా ఎటువంటి లోటుపాట్లు జరగొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మేనిఫెస్టో విడుదలతో పాటు దేశం మొత్తం జనజాతర సభ వైపు చూసేలా ఉంటుందన్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌కు నియంత్రణ ఎక్కడ!

రాజకీయాల్లో పార్టీల వ్యూహాలు అనూహ్యంగా మారుతున్నాయి. ప్రత్యర్థులను, విపక్షాలను కట్టడి చేయడానికి అధికార పార్టీలు ఫోన్ ట్యాపింగ్‌ను బ్రహ్మాస్త్రంగా మార్చుకుంటున్నాయి. దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా ఫోన్ ట్యాపింగ్‌కు కూలిపోయిన రాజ్యాలు, రాజ్యాధినేతలున్నారు. ఈ పార్టీ, ఆ పార్టీ అనే భేదం లేకుండా అధికారంలో ఉన్న పార్టీలన్నీ తన బలాన్ని ప్రజాభిమానంతో పెంచుకోవడం కన్నా ప్రత్యర్థుల కదలికలను, వ్యూహాలను ఫోన్ ట్యాపింగ్‌తో తెలుసుకుని కౌంటర్‌గా వ్యూహాలు అమలు చేయడంతో పాటు ప్రత్యర్థులను లేదా తస్మదీయులపై కేసులు పెట్టడం కూడా సరికొత్త రాజనీతిగా కనిపిస్తున్నది. ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలను 'టెలిఫోన్ ట్యాపిం గ్' కుదిపివేస్తున్నది.

గడిచిన పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌ను ఎదుర్కోవడానికి కాంగ్రెస్, బిజెపిలు 'టెలిఫోన్ ట్యాపింగ్' ను ప్రధాన ఆయుధంగా మార్చుకోవడంతో లోక్‌సభ ఎన్నికల ముందు ఇదే ప్రధానాంశంగా మారింది. ప్రజల్లో కూడా చర్చనీయాంశమైంది. అగ్ర రాజ్యంగా పేరు పొందిన అమెరికాలో 1974లోనే ఫోన్ ట్యాపింగ్‌లో అప్పటి అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ నేరారోపణ రుజువు కావడంతో తన పదవికి రాజీనామా చేశారు. ఇది వాటర్ గేట్ కుంభకోణంగా ప్రపంచ వ్యాప్తంగా చరిత్రకెక్కింది.



దేశంలో కూడా గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటకలలో అధికార పార్టీలు తమ ప్రత్యర్థులపై నిఘాను అనధికారికంగా అమలు చేసి అప్రతిష్ఠపాలయ్యారు.

ముఖ్యంగా కర్నాటకలో అప్పటి ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే తన ప్రధాన ప్రత్యర్థి దేవగౌడపై టెలిఫోన్ ట్యాపింగ్ చేసి ఆధారాలతో సహా దొరికిపోయి నైతిక బాధ్యతగా రాజీనామా చేశారు. చరిత్రలో ఇలాంటివి అనేక రాష్ట్రాల్లో, దేశాల్లో జరుగుతున్నా బయటికి వచ్చేవి కొన్ని మాత్రమే. గతంలో ప్రభుత్వాలు, రాజ్యాధినేతలు టెలిఫోన్ ట్యాపింగ్‌లో ఇరుక్కుపోయిన చేదు అనుభవాలున్నా రాజ్యాధినేతలు టెలిఫోన్ ట్యాపింగ్‌నే ఆయుధంగా మార్చుకోవడం ఆధునిక రాజ్యనీతిగా మారింది. ప్రస్తుతం తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్ రోజుకో మలుపు తిరుగుతున్నది. సీనియర్ పోలీసు అధికారులు సహా అనేక మంది రాజకీయ నేతలు పేర్లు కూడా బయటికి వస్తున్నాయి. అయితే ఇవి సాక్షాధారాలతో ఎలా రుజువు అవుతాయనేది ఇప్పుడే చెప్పలేకున్నా అసలు టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం టెలిఫోన్‌ను ట్యాప్ చేయడం నేరం. దీనికి తగిన శిక్షలున్నాయి.

కానీ రాజకీయ నేతలెవరికీ ఈ చట్టం ప్రకారం శిక్షలు పడలేదు. ఇండియన్ టెలిగ్రాఫిక్ యాక్ట్ సెక్షన్ 5(2) ప్రకారం ఇతరుల ల్యాండ్ లేదా మొబైల్ ఫోన్ సంభాషణలు వినడం నేరం. ఇది వ్యక్తిగత స్వేచ్ఛకు పూర్తిగా భంగకరం. దేశ రక్షణ, సమగ్రత, సార్వభౌమాధికారానికి ప్రమాదం ఏర్పడిన అరుదైన సందర్భాలలోనే ట్యాపింగ్‌ను అనుమతిస్తారు. అది కూడా కేంద్ర, రాష్ట్ర హోం సెక్రటరీలు అనుమతించాలి. ట్యాపింగ్‌కు అనుమతి అవసరమనుకుంటే హోం సెక్రటరీలు తొలుత 2 నెలలకే అనుమతిస్తూ ట్యాపింగ్ ఆర్డర్ ఇస్తారు. అది ప్రత్యేక పరిస్థితిలో 6 నెలలకు మించకూడదు. దీనిని నియంత్రించడానికి ప్రత్యేక రివ్యూ కమిటీ కూడా ఉంటుంది. దీనికి తోడు సుప్రీం కోర్టు కూడా పలు సందర్భాల్లో టెలిఫోన్ ట్యాపింగ్ చట్ట అనుమతి దుర్వినియోగం కాకుండా అనేక పరిమితులు కూడా విధించింది.

కాని దేశంలో అనేక రాష్ట్రాల్లో ట్యాపింగ్ అనేది అధికార పార్టీ చేతిలో బ్రహ్మాస్త్రంగా మారింది. నేటి ప్రధాని నాటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రంలో కూడా టెలిఫోన్ ట్యాపింగ్‌ను దుర్వినియోగం చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఆ రాష్ట్రంలో ఒక మహిళ టెలిఫోన్‌ను ట్యాప్ చేశారని అప్పట్లో రాజకీయ ప్రకంపనలు చెలరేగాయి. ట్యాపింగ్‌లో కూడా ఆధునికత చోటు చేసుకున్నది. టెక్నాలజీ పెరుగుదలతో పాటు సంభాషణలు వినే రికార్డు చేసే అత్యాధునిక సామగ్రి ప్రపంచ విపణిలో సులభంగా దొరుకుతున్నది. ముఖ్యంగా ఇజ్రాయెల్ దేశం పెగాసస్ అనే సాఫ్ట్‌వేర్ ద్వారా టెలిఫోన్ ట్యాపింగ్‌ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నదని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతున్నది.

కాని అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో టెలిఫోన్ ట్యాపింగ్‌ను నియంత్రించే ప్రత్యేక చట్టాలు ఎవరూ చేయడం లేదు. ట్యాపింగ్ ఆరోపణలు ఆధారాలతో సహా రుజువు కాకపోవడంతో ఎవరికీ శిక్షలు పడడం లేదు. ఈ చట్టం అంటే భయం కూడా ఎక్కడా లేదు. అందుకే ఎవరు అధికారంలో ఉన్నా ప్రత్యర్థులపై ట్యాపింగ్ వాడుకోవడం షరా మామూలుగా మారింది. వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించే ఈ పెడ ధోరణులను అరికట్టే విశాల హృదయమున్న పాలకులెవరో చూడాలి.



## ఘనంగా జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**శేర్లింగంపల్లి వెలుతురు:**
వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం యూఎస్ లో ఘనంగా జరిగాయి. అమెరికాలో తన కూతురు జనంపల్లి ప్రణతి, అల్లుడు కొండ రవికుమార్ రెడ్డి మనుమరాలు కొండా రుహానిక మనుమడు ప్రహాస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేయించి పురేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎన్ఆర్ఐ పాలెం రవికుమార్, బి రాజు, సుజిత్, వెంకట్రావు, విష్ణువర్ధన్, గోపాల్ రెడ్డి, ఎన్నారై వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మూర్తి, మోహన్ కుందా, డాక్టర్ మెహతా, కళ్యాణ్ సింగ్ పటేల్ వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పురెందర్ రెడ్డి జన్మ దిన శుభాకంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మనీయం

### బీజేపీ రాష్ట్ర బొక్క బాల్ రెడ్డి

**రాజేంద్రనగర్ (వెలుతురు):** బాబు జగ్జీవన్ రామ్ అసలైన ప్రజాస్వామ్యవాది, సమర్థ పరిపాలనాదక్షుడు అని బిజెపి రాష్ట్ర నాయకుడు బొక్క బాల్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ బుద్వేల్ లో బీజేపీ నాయకులతో కలిసి జయంతి వేడుకల్లో పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబంలో



1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన సమర్థ పరిపాలనాధక్షుడు జగ్జీవన్ రామ్ అన్నారు. జగ్జీవన్ రామ్ గొప్ప ప్రజాస్వామ్య వాది అని కొనియాడారు.ఆయన నడిచిన బాట,అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం..

### శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్...

**శేర్లింగంపల్లి వెలుతురు:**
జనం కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి



సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆర్.పి కాలనీలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సంఘ సంస్కర్తగా,స్వాతంత్ర్య సమరయోధుడిగా,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించారని కొనియాడారు.

## బాబు జగజీవన్ రామ్‌కు నివాళుర్పించిన సి ఐ నాగేంద్ర బాబు

**రాజేంద్రనగర్ (వెలుతురు):**
రాజేంద్రనగర్ బుద్వేల్ లోని బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించిన రాజేంద్రనగర్ సి ఐ నాగేంద్రబాబు ఈ సందర్భంగా యువత బాబు జగజీవన్ రామ్ చూపిన మంచి బాట లో నడవాలని అన్నారు ఈ కార్యక్రమం ఎస్ ఐ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## తుక్కుగూడ జన జాతర సభను

# విజయవంతం చేయండి..

### కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్..

**కూకట్‌పల్లి, వెలుతురు:**
తెలంగాణ రాష్ట్రంలో 14 మంది కాంగ్రెస్ పార్టీ ఎంపీలను గెలిపించడం ద్వారా రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరచవచ్చునని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి సూచించారు. శనివారం తుక్కుగూడలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు జన సమీకరణ నేపథ్యంలో శుక్రవారం బాలనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని సభ విజయవంతానికి ప్రతి కార్యకర్త తనవంతు కృషి చేయాలని సూచించారు.

నియోజకవర్గంలో నుంచి పదివేల మందిని సమీకరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశానికి ఏ ఐ సి సీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ రానున్నట్టు తెలిపారు. సామాన్యుడి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో రూపొందిం చడం జరిగిందని దీన్ని శనివారం జరిగే సభలో ప్రకటిస్తారని బండి రమేష్ తెలిపారు.

సభ విజయంపై వివిధ డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, సీనియర్ కార్యకర్తల సూచన మరియు సలహాలు తీసుకున్నారు.




## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం...

### కూకట్‌పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

**కూకట్‌పల్లి, వెలుతురు:**
బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని కూకట్‌పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, శేరి సతీష్ రెడ్డి సీనియర్ నాయకుల గొట్టిముక్కల వెంకటేశ్వరరావులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం సతీష్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ నీతి నిజాయితీ ధర్మానికి కట్టుబడి రాజకీయాల్లో కొనసాగారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమార్ లోక్ సభ స్పీకర్‌గా ఉన్న సమయంలోనే తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందిందని అన్నారు. ఉడుతరల ఉద్యమం 60 ఏళ్ల కొట్లాట చివరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఇది తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో బాబు జగ్జీవన్ రామ్ తో పాటు ఆయన కుమార్తె మీరా కుమార్ చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు.



బాబు జగ్జీవన్ రామ్, మీరా కుమార్ లాంటి ఆదర్శ నేతలను ఇప్పటికైనా నాయకులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. సంజీవరావు, రఘు, సంతోష్, హాసీ టౌచర్, నల్లికాంత్, శ్రీధర్, మోయిస్, సీనియర్ నాయకురాలు పుష్ప రెడ్డి బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ ,ప్రసన్న కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల..

**జన జాతరను విజయవంతం చేద్దాం: కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్.. టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**

**కూకట్ పల్లి వెలుతురు:**
లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టో ను తుక్కుగూడ వేదికగానే విడుదల చేయాలని కాంగ్రెస్ అగ్రనాయకత్వం నిర్ణయించిందని ఈ సభకు కూకట్ పల్లి నియోజకవర్గ నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు తుక్కుగూడలో జరగబోయే “జన జాతర” సభను విజయవంతం చేయుటకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఈ సభకు కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలనీ పేర్కొన్నారు. ఈ సభలోనే జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేస్తారన్నారు. అనంతరం సత్యం శ్రీరంగం



మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసేందుకు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ ముఖద్వారానికి భూమి పూజ..

**కూకట్‌పల్లి, వెలుతురు:**
కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి ప్రధాన ముఖ ద్వారానికి శుక్రవారం భూమి పూజ చేశారు. పార్టీలకు అతీతంగా బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ప్రధాన అర్చకులు పరాంకుశం వెంకటాచార్యులు బస్తీ వాసులతో ప్రత్యేక పూజలు చేయించి కమాన్ నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. చింతల్‌లోని ఆర్ఎన్‌సి ఆసుపత్రి నిర్వాహకులు కమాన్ నిర్మాణానికి సహకరిస్తామని తెలియజేయడంతో పాటుగా పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్తివాసుల తరపున ఆసుపత్రి యాజమాన్యానికి బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బస్తి మహిళలు ఆసుపత్రి నిర్వాహకులను ఘనంగా శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా చంద్ర రెడ్డి మాట్లాడుతూ బస్తి అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించడంతోపాటుగా భావితరాలకు ఉపయోగపడేలా బస్తీ రూపురేఖలను మార్చి సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. బస్తి అభివృద్ధిలో తనకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు, బస్తి వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదర్శమైన బస్తీ కోసం ప్రతినిత్యం ప్రజల అందుబాటులో ఉంటానని చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన



కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, బస్తీ నేతలు చర్ల రామ కృష్ణారెడ్డి, అనంతరాములు, ధర్మారావు, కిరణ్ ,శోభారాణి ,శ్రీలత, సులోచన, కనకా రెడ్డి , విజయ్, రాజేష్, వనం ఆంజనేయులు, యాదగిరి మేస్త్రి, ముత్యం వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండు గౌడ్, సత్యనారాయణ గౌడ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ అసలైన ప్రజాస్వామ్యవాది, సమర్ధ పరిపాలనాదక్షుడు..

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ..

**శేర్లింగంపల్లి వెలుతురు:**
బాబు జగ్జీవన్ రామ్ అసలైన ప్రజాస్వామ్యవాది, సమర్ధ పరిపాలనాదక్షుడు అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ కొనియాడారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండా పిజెఆర్ నగర్ కాలనీలో బిజెపి నాయకులు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు నర్సింగ్ యాదవ్ తో కలిసి పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన సమర్ధ పరిపాలనాధక్షుడు జగ్జీవన్ జి అన్నారు. జగ్జీవన్ రామ్ గొప్ప ప్రజాస్వామ్య వాది అని కొనియాడారు.ఆయన నడిచిన బాట,అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి టప్పరగు బిజెపి నాయకులు సుధాకర్, చాంద్ పాషా, అంజన్న, బాలకృష్ణ, బాబ్జి యాదవ్,రాజు,శివ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### - వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**కూకట్‌పల్లి, వెలుతురు:**
బాబూజీగా ప్రసిద్ధి చెందిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బోయిన్ పల్లి డివిజన్ ఓల్డ్ బోయిన్ పల్లి లాస్ట్ బస్ స్టాప్ ఆవరణలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వర మాట్లాడుతూ అజాతశత్రువుగా భారత రాజకీయ,



సామాజిక రంగాల్లో వెలుగొందిన బాబూజీ నడిచిన బాట.. ఆయన అనుసరించిన మార్గాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పప్పు పటేల్, సంతోష్, గడ్డం నర్సింహ, గుండోళ్ల జగదీష్ బాబు, నల్లోళ్ల రాజేందర్, యాదగిరి, రోజా, శశికళ తదితరులు పాల్గొన్నారు.

### జన జాతర బహిరంగ సభను

## జయప్రదం చేద్దాం...

### తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సత్తాను దేశానికి చాటుదాం.

### తుక్కుగూడ సభలో భారీగా పాల్గొనాలని కాంగ్రెస్ శ్రేణులకు తుంగతుర్తి రవి పిలుపు

**మేడిపల్లి వెలుతురు:**
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నేడు తుక్కుగూడలో నిర్వహిస్తున్న జన జాతర భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కాంగ్రెస్ నాయకులకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం పాల్గొని భారత దేశ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఉచిత హామీలను,ఎన్నికల మేనిఫెస్టోను విడుదల తుక్కుగూడ జన జాతర మహాసభ వేదికగా విడుదల చేయబోతుందని, కాంగ్రెస్ అధినాయకత్వంతో పాటు,రాష్ట్ర నాయకత్వం ముఖ్య మంత్రి, మంత్రులు ప్రజాప్రతినిధులు,పాల్గొంటున్న భారీ బహిరంగ సభలో పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని జన జాతర మహాసభను విజయవంతం చేయాలని తుంగతుర్తి విజ్ఞప్తి చేశారు.



### ఈ నెల 7న జహీరాబాద్‌కు

## మాజీ మంత్రి కేటీఆర్ రాక

**జహీరాబాద్, 05 ఏప్రిల్ వెలుతురు :**
పవిత్ర మాసం రంజాన్ సందర్భంగా ఈనెల 7వ తేదీన మాజీ మంత్రి స్వర్గీయ ఫరీదోద్దీన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతున్నట్లు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి స్వర్గీయ ఫరీదోద్దీన్ తనయుడు మాజీ టీఎస్ ఐడీసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ తెలిపారు. ఈ ఇఫ్తార్ విందులో జిల్లాలోని ప్రముఖులు, మాజీమంత్రి ఫరిదోద్దీన్ అభిమానులు, నియోజకవర్గంలోని శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై ఇఫ్తార్ విందును ఆస్వాదించి ఫరిదోద్దీన్ కుటుంబ సభ్యులకు ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ చెప్పిందే చేస్తుంది..చేసేదే చెబుతుంది...

### కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్..

**కూకట్‌పల్లి, వెలుతురు:**
గత ప్రభుత్వం అనుసరించిన అస్తవ్యస్త విధానాలను తప్పుడు విధానాలను సరిచేస్తూ సంక్షేమం అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం అల్లాపూర్ డివిజన్లో, సఫ్దర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాలయాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు వందమంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి బండి రమేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అల్లాపూర్ లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దావోస్ సదస్సు కు వెళ్ళిన రేవంత్ రెడ్డి రాష్ట్రానికి సుమారు 30 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను రాబట్టారన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఐటీ పరిశ్రమలు అభివృద్ధి చేసేందుకు రేవంత్ సర్కార్ కృషి చేస్తుందన్నారు

కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తుందని చేసేదే చెప్తుందని ఎన్నికల సందర్భంలో ఇచ్చిన వాగ్దానాల్లో ఐదు వాగ్దానాలు ఇప్పటికే అమలు చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా అన్ని పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవడం ద్వారా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం బలపడి కేంద్రం నుంచి మరిన్ని నిధులు తెచ్చుకోవడానికి అవకాశం లభిస్తుంది అన్నారు. వంద రోజుల్లో 30 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధికి పూర్తి భరోసా



లభిస్తుందన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేదల పక్షపాతిగా ఉంటుందని వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య చాలావరకు పరిష్కారం అవుతుందన్నారు నగరంలోనూ చాలా చోట్ల లింక్ రోడ్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

టీఆర్ఎస్ నాయకుల నాలాలు ప్రభుత్వ స్థలాలు చెరువులు కబ్జా చేసి అమ్మకు తిన్నారని వీరందరి సంగతి తెలుస్తామని బండి రమేష్ హెచ్చరించారు. చెప్పిందే చెప్పి గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎవరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేకపోయింది అన్నారు. దేశ సంపదను ప్రధాని మోడీ ఆదానికి అంబానీకి దోచిపెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలదే అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, విటల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ మోహినిద్దీన్, సుంకన్న, నరసింహ, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజీవన్ రామ్‌కు పూలమాలతో నివాళుర్పించిన కాంటెస్టేడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్ (వెలుతురు):**
రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సమాజంలో అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంగ సంస్కర్త స్వాతంత్ర్య సమర యోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవాన్ రామ్ 117 వ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిబద్ధత, సచిలత, దళిత జోనొదరణకు ఆయన చేసిన కృషి ఎన్నలేనిదన్నరు. స్వేచ్ఛా, సమానత్వం, సామాజిక న్యాయం, సంతోషం నిండిన చైతన్యవంతం, సమాజానికి సూచికలు అన్నది ఆయన విశ్వాసం అన్ని కార్పొరేటర్ తెలియచేయడం జరిగింది. అదే విధంగా బాబు జగ్జీవన్ రామ్ జీవితం వారు విశ్వసించిన విలువలు మన నడవడి లో కొనసాగిస్తామని ప్రతి ఒక్కరూ సమాజ అభ్యునతి కి పాటుపడాలని కార్పొరేటర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాబు జగ్జీవాన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బొక్క బల్ రెడ్డి, బాబు రావు, సదానంద్, కోరని క్రాంతి, తలరి చిన్న, పాండు యాదవ్, శంకర్ రెడ్డి, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






### నవాబ్ పేట్ మండలానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

**నవాబుపేట్ (వెలుతురు న్యూస్):**
తేదీ గురువారం 5,4 2024 నవాబుపేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా బిఆర్ఎస్ బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు మరియు బిజెపి సీనియర్ నాయకులు చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామన భీమరత్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది

మాజీ సర్పంచ్ లింగంపల్లి సోలిపేట నర్సింలు మరియు గ్రామస్తులు, మాజీ సర్పంచ్ పూలపల్లి నారే గూడెం తిరుపతి రెడ్డి నాయకులం సర్పంచ్ బి పరమయ్య గొల్లగూడెం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాదిరెడ్డి పల్లె మాజీ ఉపసర్పంచ్ షామయ్య మరియు గ్రామస్తులు, పిఎసిఎస్ డైరెక్టర్ మినపల్లి కలన్ అంజయ్య మరియు మండల సీనియర్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సమక్షంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామన భీమ భరత్ గారి సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మండల పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ పులి గారిగోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎస్ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి, మండల్ ఉపాధ్యక్షులు సామ సంజీవరెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు శ్రీధర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గణపురం ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి,మల్గారి మాణిక్ రెడ్డి, మాదిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కోదండమ్, పిఎసిఎస్ కొత్త కాపు మల్లారెడ్డి ,కొత్త కాపు శ్రీనివాస్ రెడ్డి,తలారి రాజు,రత్నం,సురేష్,లింగంపల్లి మాజీ ఎం శ్రీనివాస్ లింగంపల్లి విలేజ్ కమిటీ అధ్యక్షులు ఎల్లకొండ మహేందర్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి ఫుల్ మామిడి దాన నర్సింలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి గోపాల్ రెడ్డి



ఎండి మిరాజ్ ఎండి అమీర్ ఖాన్ నారాయణ శంకరయ్య గంగుల గొల్లగూడెం చిటిగిద్ద గ్రామస్తులు దయాకర్ రెడ్డి ,అనంతయ్య, రాజ్ కుమార్ ,త్యాగ రాజు, తిమ్మారెడ్డిపల్లి మల్లేష్ ,శ్రీనివాస్ రెడ్డి సికిందర్ , నారేగుడెం గ్రామస్తులు ,కృష్ణారెడ్డి గిరి శ్రీశైలం ,మండలంలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు పార్టీలో చేయడం జరిగింది...





## నవాబుపేట్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్

# 117వ జయంతి వేడుకలు..

### బాబు జగ్జీవన్ రామ్ అసలైన ప్రజాస్వామ్యవాది, సమర్ధ పరిపాలనాదక్షుడు

### అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ ఆనందం

**నవాబు పేట్ (వెలుతురు న్యూస్):**
దేశం లోని నేటి పేద దళిత వర్గాలకు నిజమైన స్ఫూర్తి బాబు జగజ్జీవం రామ్ అని నవాబు పేట్ మండల అంబేద్కర్ సంగం అధ్యక్షుడు ఆనందం ఈ విధంగా

శుక్రవారం నాడు భారత మాజీ ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 117వ జన్మ దిన వేడుకలను నవాబుపేట్ లో ఆనందం ఆధీనంలోనిర్వహించారు .

బీహార్ లోని ఒక సామాన్య పేద దళిత కులం లో పుట్టి జీవితం లో ఎదురైన ప్రతి కష్టాల్ని అవమానాలను అధిగమించి భారత దేశ ఉప ప్రధానిగా ఎదిగిన ఆయన జీవితం తనలాంటి ఎందరికో ఆదర్శం అన్నారు.

జగ్జీవన్ రాం (ఏప్రిల్ 5, 1908 – జులై 6, 1986) పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు.

బాబూ జగ్జీవన్ రాం

జగ్జీవన్ రాం 1991లో భారత తపాలా బిళ్ళమీద బాబూ జగ్జీవన్ రాం భారత 4ఉప ప్రధాని చరణ్ సింగ్‌తో పాటు

పదవీ కాలం 1977 మార్చి 24 – 1979 జూలై 28

ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్ ముందు

మొరార్జీ దేశాయ్ తరువాత యశ్వంతరావ్ చవాన్

కేంద్ర రక్షణ మంత్రి పదవీ కాలం

1977 మార్చి 24 – 1978 జూలై 1

ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్

ముందు సర్దార్ స్వరణ్ సింగ్

తరువాత సర్దార్ స్వరణ్ సింగ్

పదవీ కాలం

1970 జూన్ 27 – 1974 అక్టోబరు 10

ప్రధాన మంత్రి

ఇందిరా గాంధీ ముందు బన్సీలాల్ తరువాత

చిదంబరం సుబ్రమణ్యం

వ్యక్తిగత వివరాలు: జననం 1908 ఏప్రిల్ 5

చంద్వా, భోజ్‌పూర్ జిల్లా, బీహార్, ఒకప్పటి బ్రిటీషు రాజ్యం (ఇప్పటి భారతదేశం)

మరణం: 1986 జూలై 6 (వయసు 78)

రాజకీయ పార్టీ: భారత జాతీయ కాంగ్రెస్ – జగ్జీవన్ (1981–1986)

ఇతర రాజకీయ పార్టీలు

భారత జాతీయ కాంగ్రెస్ (1977 కు ముందు)

ప్రజాస్వామ్య కాంగ్రెస్ (1977)

జనతా పార్టీ (1977%--1981)

సంతానం: సురేశ్, మీరా కుమార్

పూర్వ విద్యార్థి: బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం

కలకత్తా విశ్వవిద్యాలయం 1946లో, అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు.

అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు. మరీ ముఖ్యంగా అతను 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నాడు, ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడింది. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం.%ళి18 ళి28

%భారత అత్యవసర స్థితి సమయంలో (1975-77) ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చినప్పటికీ, 1977 లో కాంగ్రెస్‌ని విడిచిపెట్టి, జనతా పార్టీ కూటమిలో చేరాడు.తరువాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీతో పాటు అతను భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశాడు (1977–79). తరువాత 1981లో, అతను భారత జాతీయ కాంగ్రెస్ (జె) ను స్థాపించాడు. అతని మరణం తరువాత, అతను స్వతంత్ర భారతదేశం మొట్టమొదటి క్యాబినెట్‌లో చివరిగా జీవించి ఉన్న చివరి తాత్కాలిక మంత్రి, జీవించి ఉన్న చివరి సభ్యుడు. బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఆనందం వైస్ ప్రెసిడెంట్ దళిత రత్న అవార్డు గ్రహీత బి శివరాజ్ కోశాధికారి ఎన్ జాన్ ప్రచార కార్యదర్శి ఎం రత్నం కె రత్నం ముఖ్య సలహాదారుడు ఎన్ చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ చెడిగిద్ద ప్రభావతి నారా గూడా పరమయ్య రత్నం ప్రకాశం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మాదిరెడ్డిపల్లి రవికుమార్ ఎమ్మార్పీఎస్ సెక్రటరీ శ్యామ్ వెంకటేశం శాంత కుమార్ నవాబ్ పేట్ మండల అధికారులు ప్రజాప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు



## రాజేంద్రనగర్‌లో ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్ (వెలుతురు):**
మాజీ ఉప ప్రధాని బడుగు బలహీన వర్గాల నేత బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పచ్చ నర్సింగరావు ప్రధాన కార్యదర్శి సూర్యం కోశాధికారి రగడంపల్లి శ్రావణ్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చౌరస్తాలో (ఆరంగర్)లో ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది అందులో ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ శాసనసభ్యులు తోలుకంటి ప్రకాశ్ గౌడ్ మండలి మాజీ చైర్మన్ కె.స్వామి గౌడ్ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్ అర్చన ఎం.సంగీత చిన్న పిల్లల వైద్యులు ఎస్. అమరేందర్ కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సదలక్ష్మి సుభాష్ రెడ్డి భూపాల్ రెడ్డి శ్రీధర్ రామేశ్వర్ పోయిల జీవన్ దాస్ టి ఆర్ శ్రీరాములు పోతురాజు యాదయ్య కోరని దయానంద్ చిత్తారి జాన్ పాల్ పలుగు చెరువు మహేష్ పంబాల రాజు దనుంజయి వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.

## తపస్ ఆధ్వర్యంలో ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

**తొర్రూర్, వెలుతురు:**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యం లో తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రం లోని పాల కేంద్ర కూడలి లో గల డా.బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భం గా విగ్రహాని కి పూల మాల వేసి ఘనం గా నివాళులర్పించడం . ఈ సందర్భం గా తపస్ జిల్లా అధ్యక్షులు జంజరాల నాగరాజు మాట్లాడుతూ.,డా.బాబు జగ్జీవన్ రామ్, గొప్ప, స్వాతంత్ర్య,సమర,యోధుడు,సంఘ సంస్కర్త,రాజకీయ వేత్త వారు బాబూజీ గా సుప్రసిద్ధుడు,భారత పార్లమెంట్ లో నలభై హేండ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించి భారత ఉప ప్రధాని గా ఎనలేని సేవ లు చేసిన ప్రజా నాయకుడుగా కొన సాగారు.ఈ సందర్భం గా బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల కు చేసి నటువంటి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో దంతాలపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెమడ హరిబాబు,మేరుగు రమేష్,తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు అరుణ్ కుమార్,నెల్లికుదురు మండల ప్రధాన కార్యదర్శి కొండ సుధాకర్,జిల్లా టెక్నికల్ వింగ్ కన్వీనర్ చెన్నోజు కళ్యాణ్, ఉపాధ్యాయులు తాళ్లపల్లి రాజు సందీప్,తదితరులు, పాల్గొన్నారు.




# వికలాంగుల పెన్షన్ పెంపు హామీ ఏమైంది

### ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

### పురుష వికలాంగులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి

### అంత్యోదయ రేషన్ కార్డు 35 కిలోల బియ్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

**వెలుతురు, న్యూస్ నారాయణపూర్:**
సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్.వారు మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ పెంచి ఇస్తామని 100 రోజులు లోపు వికలాంగునికి పెన్షన్ అందజేస్తామని చెప్పడం జరిగింది.కానీ ఇప్పటికీ ఆ పెన్షన్ ఇవ్వడం లేదు వెంటనే హామీని అమలుచేసి పెన్షన్ అందజేయాలన్నారు.

ప్రతి వికలాంగునికి అంతోదయ రేషన్ కార్డు ద్వారా 35 కిలోల బియ్యం ఇవ్వాలని,ప్రతి పురుష వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.మహిళా వికలాంగులకు గ్రామాల్లో ఇంటిదగ్గరే కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. వికలాంగులకు కోటాలో ఉన్న ప్రభుత్వ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేసి ఉద్యోగ అవకాశ కల్పించాలి కోరారు. స్వయం ఉపాధిలో



రాణించేందుకు వికలాంగులకు వ్యాపారం చేసుకోవడానికి బ్యాంకు ద్వారా ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా 100% సబ్సిడీతో 10 లక్షల రూపాయలు రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకర్లు కూడా వికలాంగులపై మానవతా దృక్పథంతో ఆలోచన చేసి వారి ఎదుగుదలకు సహకరించాలని వివిధ కారణాలతో రుణాలు ఇవ్వకపోవడం మంచి పద్ధతి కాదన్నారు.

అనంతరం పుట్టపాక గ్రామ కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు పిట్ట శ్యాంసుందర్, అధ్యక్షులు జోకు వెంకటేశం, ఉపాధ్యక్షులు కుక్కల వెంకటయ్య, కార్యదర్శి ఆడెపు గాంధీబాబు, సహాయక కార్యదర్శి జోకు శంకరయ్య, కోశాధికారి జోకు జ్యోతిబాస్, ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా ఉపాధ్యక్షులు పిట్ట శ్యామసుందర్, ఎన్ పి ఆర్ డి జిల్లా కమిటీ సభ్యులు జోకు స్వామి, కార్యదర్శి ఆడెపు గాంధీ బాబు,కోశాధికారి జోకు జ్యోతిబాస్,కొంగరి సత్తయ్య, జోకు శంకరయ్య, ఐతురాజు లింగస్వామి, ఈదుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసిన

# యాదవ సంఘం పెద్దలు

**వెలుతురు న్యూస్, యాదాద్రి జిల్లా:** రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామం శ్రీకృష్ణ గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా, యాదవ సంఘం సభ్యులు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అదేవిధంగా సంఘం యొక్క సమస్యలను, అవసరాలను వివరించడం జరిగింది. వేముల వీరేశం సానుకూలంగా



స్పందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తీర్వాల మలయ్య యాదవ్, కార్యదర్శి బెల్లి లింగస్వామి యాదవ్, ఉపాధ్యక్షులు రేపాక లింగస్వామి యాదవ్, డైరెక్టర్లు సాగర్ల శేఖర్ యాదవ్, జాల చంద్రయ్య యాదవ్, దగ్గుల గోపాల్ యాదవ్, మచ్చ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మతతత్వ బీజేపీ రాబోయే ఎన్నికల్లో ఓడిద్దాం

### బీజేపీతో దేశానికి ప్రమాదం

### మారుపాక అనిల్ కుమార్ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ

**సిద్దిపేట రురల్, వెలుతురు ఏప్రిల్05:**
మతం ప్రజల వ్యక్తిగత జీవితాల నుండి రాజకీయాల్లోనికి చొరబడడం మూలంగా ప్రజల మధ్య తీవ్ర విభేదాలకు దారితీస్తున్నాయని మతోన్మాద బీజేపీ దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టడమే లక్ష్యం పెట్టుకున్నదని రాబోయే ఎన్నికల్లో బీజేపీ ని ఓడించాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్)తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు..

శుక్రవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన భవన్ లో డిహెచ్ పిఎస్ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు రామగళ్ల నరేష్ అధ్యక్షతన జరిగింది సమావేశానికి ప్రారంభానికి ముందు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు..

అనంతరం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ బిజెపి మోడీ నేతృత్వంలో అధికారంలోకి వచ్చాక దేశంలో మత సామరస్యం తీవ్రంగా దెబ్బతిందని దళితులపైన దాడులు పెరిగినాయని అన్నారు..లౌకిక దేశాన్ని హిందూరాజ్యం గా




మార్చుడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శరవేగంగా పావులు కదుపుతుందని.పౌరసత్వ చట్టాన్ని వెంటనే అమలు చేస్తామని చెప్పడం వరకు ఆ పోకడలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ప్రజలలో మత ప్రతిపాదికన చీలికలు తెచ్చి మతం ప్రజల వ్యక్తిగత జీవితాల నుండి రాజకీయాల్లోనికి చొరజోప్పి ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం తెచ్చేలా బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని మండిపడ్డారు దళితులపై దాడులకు అంతే లేదని అంతేగాక మోడీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని తన గుప్పట్లోకి తీసుకుందని స్వతంత్ర న్యాయవ్యవస్థ అస్తిత్వం కూడా ప్రమాదంలో పడిందన్నారు ఆర్ఎస్ఎస్ కన్ను సన్నుల్లోని బిజెపి పదేండ్ల పరిపాలనలో దేశం సరిహద్దు ఉద్రిక్తతలు దేశంలోపల మత విద్వేషాలు గ్రామాల్లో కుల ఘర్షణలు మినహా బిజెపి దేశ ప్రజలకు చేసింది ఏది లేదని బిజెపి తో ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని పైగా దేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి పూనుకుందని అన్నారు..

రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి ఒక పథకం ప్రకారంగా సకల ప్రయత్నాలు ప్రారంభించిందని 400 సీట్లు పార్లమెంట్లో గెలిస్తే భారత రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేస్తామని కర్ణాటక బిజెపి ఎంపీ అనంత హెగ్డే వాఖ్యానించాడని ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా మళ్ళీ అధికారులకు రావాలని చూస్తున్నా బిజెపిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దళితులు ఓడించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో డి హెచ్ పి ఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ జేరిపోతుల జనార్ధన్ గుజ్జుల రమేశ్ మిట్టపల్లి సుధాకర్ వేల్పుల ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## తాడి చెట్టు మీద నుండి కిందపడి

# గీతా కార్మికుడికి తీవ్ర గ్రామాలు

**వెలుతురు న్యూస్ యాదాద్రి జిల్లా:**
రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన కూనూరు పాండు తండ్రి సత్తయ్య వయస్సు (48) సంవత్సరాలు అనే వ్యక్తి రోజు వారీ వృత్తిలో భాగంగా శుక్రవారం ఉదయం తాడి చెట్టు ఎక్కి కళ్ళు తీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడటంతో వెంటనే గమనించిన తోటి గీత కార్మికులు వెంటనే దగ్గరలోని రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తరలించారు. వైద్యుల పరిశీలనలో నడుము వెన్నుపూస మరియు ఎడమ కాలు కి బలమైన దెబ్బలు తగిలినట్టు నిర్ధారించారు. గీత కార్మికునికైన గాయాలు స్కానింగ్ రిపోర్ట్ ల ప్రకారం మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.





## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం...

### హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 005:** శుక్రవారం రోజున బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తన కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసే ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, మహేష్, జాకి, మల్లేష్ , కొండయ్య, జగదీష్, అభిషేక్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.





**మక్తల్ అసెంబ్లీ వెలుతురు ఏప్రిల్ 05:**
నర్వ మండల్ మక్తల్ అసెంబ్లీ మహబూబ్నగర్ పార్లమెంట్ బూత్ కమిటీ మీటింగ్ సమావేశంలో పాల్గొన్న బొక్క బాల్ రెడ్డి మక్తల్ అసెంబ్లీ ప్రబారి



**మక్తల్ అసెంబ్లీ వెలుతురు ఏప్రిల్ 05:** ఆత్మకూరు (మండల్ )అమరచింత (మండలం) బూత్ కార్యకర్తల సమావేశం మక్తల్ అసెంబ్లీ మహబూబ్నగర్ పార్లమెంట్ సమావేశంలో పాల్గొన్న బొక్క బాల్ రెడ్డి మక్తల్ అసెంబ్లీ ప్రబారి



**రాజేంద్రనగర్ వెలుతురు ఏప్రిల్ 05:** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఇవే మా ఘన నివాళులు బుద్వేల్ రాజేందర్ నగర్ అసెంబ్లీ చేవెళ్ల పార్లమెంట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొక్క బాల్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు మరియు నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా

## నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, 05 ఏప్రిల్, వెలుతురు :** స్వతంత్ర సమర యోధులు,సంఘుసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని పస్తాపూర్, రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలోని డాక్టర్. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికీ తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్ మెంట్ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం.ఉజ్వల్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మండలం జెడ్పీటీసీ జి.రాందాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోల్ల.భాస్కర్, మాజీ కౌన్సిలర్ శేఖర్, అనంత నవీన్, నాగిరెడ్డి, నర్సింహా యాదవ్, నతనేయల్, ప్రమోద్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# రైతులపై కాంగ్రెస్‌ది కపట ప్రేమ...

### మాయమాటలతో రైతాంగాన్ని మోసం చేసింది కాంగ్రెస్ ...

### కరీంనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ధూబాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు కడార్ల రతన్

**కరీంనగర్, వెలుతురు ఏప్రిల్ 05:** రైతాంగాన్ని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, అధికారం లోకి రావడానికి రైతులను మభ్యపెట్టి అనేక హామీలు గుప్పించి నేడు దాటవేసే ధోరణిలో ఉందని, అరు గ్యారంటీలో రైతులకు ఇచ్చిన గ్యారెంటీనీ అమలు చేయలేదని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు కడార్ల రతన్ అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ కరీం నగర్ బిజెపి మండల శాఖ అధ్యక్షులు కడార్ల రతన్ తన స్వగృ హంలో నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు కడార్లరతన్‌లు మాట్లాడుతూ సాగునీరు లేక పంటలను కాపాడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం రైతులు అనేక కష్టాల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని, సాగునీరు అందించక తీవ్ర ఇబ్బందులు పెడు తుందనీ ఆరోపించారు.

రైతన్నలు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు సాగునీరు లేక నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. రెండు లక్షల రుణమాఫీ , 15వేల రైతు భరోసా, కౌలు రైతులకు ఇస్తామనీ రైతులను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతంగంపై చిత్తశుద్ధి ఉంటే పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలనీ, తక్షణమే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు క్వింటాలుకు రూ.500బోనస్ ప్రకటించాలనీ,. ఇతర పంటలకు సైతంబోనస్ అందించాలనీ, తాలు, తేమ, తరుగుతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ, ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ.12 వేలు ఇవ్వాలనీ, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలనీ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలనీ,సమగ్ర పంటల బీమా ను అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలనీ డిమాండ్ చేశారు. అనంతరం రైతు దీక్ష చేపట్టినమండల అధ్యక్షులు రతన్ కి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమణ చేయించారు.

ఇట్టికార్యక్రమంలో మండల అధ్యక్షులు కడార్ల రతన్, మండల ప్రధాన కార్యదర్శి వేముల అనిల్ కుమార్ ఓ బి సి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టవెని రేణు, యువ మోర్చా మండల అధ్యక్షులు యువ ప్రశాంత్, కదరి శ్రీనివాస్, శ్రీనివాస్, దాసరి రవి, వంశీ,సదానందం, మల్లారెడ్డి, మల్లేశం, ఆనంద్, సురేష్ విజయ్, శ్రవణ్, రాజశేఖర్, కరణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### అడ్డగోలుగా దోచుకుంటున్న ప్రైవేట్ ఆసుపత్రుల

# దోపిడీని అరికట్టాలి : జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:** నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పలు ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ వైద్యశాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్ గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చి ఆసుపత్రికి వెళ్లిన అవసరం ఉన్న లేకున్నా అన్ని పరీక్షలు చేయించాల్సిం దేనని అన్నారు.కనీస వసతులు లేని ఆసుపత్రుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్ఎంపీలకు, పిఎంపీలకు కమిషన్ల ఎర చూపించి పేషెంట్లను తమ ఆసుపత్రులకు రప్పించుకుంటు న్నారు. ఆసుపత్రులతో పాటు రక్త పరీక్షలు, ఎక్స్ రే క్లినిక్ లు యదేచ్చగా వారికి ఇష్టం వచ్చినట్లు ఫీజు లు దండుకుంటు న్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఏ పరీక్షకు ఎంత ఫీజు వసూలు చేయాలి? ఏ చికిత్సకు ఎంత డబ్బు చెల్లించాలి? అనే బోర్డులను ప్రదర్శించాల్సి ఉంటుంది. కానీ ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య చికిత్స కోసం దేనికి ఎంత చెల్లించాలి? అనే సూచిక బోర్డులు లేకపోవడంతో గ్రామీణ నిరక్షరాస్యులైన పేద ప్రజలను దొరికిన కాడికి దోచుకుంటున్నారు. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న డయాగ్నస్టిక్స్, ఫిజియోథెరపీ, ల్యాబులు ఫీజుల విషయంలో కూడా అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కానింగ్ సెంటర్లు నడవడం లేదన్నారు. సేవాభావంతో చేయాల్సిన వృత్తి ధనార్జనే ధ్యేయంగా నడుస్తోంది. ఈ కార్యక్రమంలో విక్రమ్, నర్సింహ పాల్గొన్నారు.





# దేశీ శిక్షణతో డీలర్లకు అవగాహన కార్యక్రమం

### రైతులకు అవగాహన కల్పించడమే దేశీ సంకల్పం...

### దేశీ ప్రోగ్రాం ఫెసిలిటేటర్ రామ్ చందర్ రావు..

**తొర్రూర్ వెలుతురు:** డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్ పుట్ డీలర్స్ ఆధ్వర్యంలో వివిధ పంటల పైన ఫెర్టిలైజర్ డీలర్స్ కు అవగాహన కల్పించడానికి దేశీ పనిచేస్తుందని దేశి ప్రోగ్రాం ఫెసిలిటేటర్ రామ్ చందర్ రావు అన్నారు. శుక్రవారం తొర్రూర్ మండలంలో ని ఖానాపురం అశోక్ రెడ్డి పామాయిల్ తోటలో 40 మంది ఫర్టిలైజర్ డీలర్లకు శిక్షణలో భాగంగా క్షేత్ర సందర్శన చేశారు ఈ కార్యక్రమానికి ఉద్యాన శాఖ అధికారి రాకేష్ తో కలిసి రాంచందర్రావు మాట్లాడుతూ వ్యవసాయం రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని ఇన్పుట్ డీలర్ల కోసం 2003వ సంవత్స రంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని తెలిపారు ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ నిర్వహణ విస్తరణ శిక్షణ సంస్థలు మేనేజ్ ద్వారా అమలు చేయబడుతుందని అన్నారు భారతదేశంలో దాదాపు 3 లక్షల మంది వ్యవసాయ ఇన్ పుట్ డీలర్లు ఉన్నారన్నారు వీరు వ్యవసాయ సమాచారానికి ప్రధాన వనరుగా ఉన్నారని అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం డీలర్లకు ఏ పంటపై ఏ విధమైన మందులు ఇవ్వాలని అదే విధంగా రైతులకు ప్రోగ్రాంను అందుబాటులోకి తీసుకొచ్చిందని దీని ద్వారా ఒక్కొక్క బ్యాచ్లో 40 మంది డీలర్లు ఉంటారని వారికి ట్రైనింగ్ పద్ధతిలో అవగాహన కల్పించి వ్రాత పరీక్షలో నిర్వ హించి ఉత్తీర్ణత పొందిన వారికి దేశీ డిప్లమా సర్టిఫికెట్‌లు అందజేస్తారని తెలిపారు.

ఈ శిక్షణ ద్వారా డీలర్లకు వివిధ అంశములపై చక్కని అవగాహన కలుగుతుందని వారు రైతులకు సరైన సూచనలు సలహాలు ఇవ్వగలుగుతారని అన్నారు ఈ కార్యక్రమంలో పందిరి సాగు లో బీర ఆయిల్ ఫామ్‌లో అంతర పంటల సాగు డ్రిప్ పరికరాలు పనిచేసే విధానము నిర్వహణ మామిడికాయలను బ్యాగ్ గింగ్ పద్ధతిలో కాపాడుకునే విధానము గురించి వివరంగా తెలుసుకున్నారని తెలిపారు. మహబూబాద్ జిల్లాలో 400 మంది డీలర్లు ఉండగా 160 మంది డీలర్లకు శిక్షణ పూర్తయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో.డీలర్స్,నారాయణ రావు, వెంగళరావు, యాకన్న,అనిల్ సురేష్,గోపాల్,నరసింహ రెడ్డి,రాకేష్,పపాలల్,భారత్,బాలోజీ తదితరులు పాల్గొన్నారు.



### బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్ (వెలుతురు):** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని అరుంధతి సంక్షేమ సంఘము అధ్యక కార్యదర్శి కొరని ప్రసాద్ కొరని వరప్రసాద్ కొరని రాజు మంచాల నరేష్ గోల్కొండ మోహన్ చందు అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుద్వేల్ బిజెఆర్ చౌరాస్థలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాజీ శాసనమండలి సభ్యుడు స్వామి గౌడ్ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్స్ అర్చనా సంగీత జగజీవన్ రామ్ విగ్రహానికి నివాళుర్పించారు ఈ కార్యక్రమం లో వివిధ పార్టీ ల నాయకులు భీమార్జున్ రెడ్డి కొరని బాల్ రాజ్ సదానంద్ హెడ్ మాస్టర్ కొరని అర్జున్ రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి కొరని దేవదానం కొరని దేవదాస్ కొరని రవీందర్ పోతురాజు యాదయ్య కొరని శ్యామ్ కొరని నరేందర్ కే ఏల్ బాబురావు కొరని శ్రవణ్ గుంటి రవీందర్ గుంటి రత్నం కొరని జయానంద్ కొరని కిషన్ జాన్ ప్రవీణ్ అప్పరెడ్డి గూడెం మహేందర్ రుక్కయ్య రవీందర్ కొరని ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# పీడిత వర్గాల కోసం జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అమూల్యం

### బాబు జగ్జీవన్ రామ్‌కు వకుళాభరణం ఘన నివాళి

**న్యూ డిల్లీ ఏప్రిల్ 5(వెలుతురు న్యూస్):**
పీడిత వర్గాల కోసం జీవితాంతం నిస్వార్థంగా పనిచేసిన, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ సేవలు అమూల్యమైనవని ,తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళా భరణం కృష్ణమోహన్ రావు అన్నారు.శుక్రవారం ఉదయం బాబు జగజ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా, న్యూఢిల్లీలోని బాబు స్మారక స్థలం" సమతా స్థల్ "వద్ద పుష్పాలు సమర్పించి,ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం న్యూ ఢిల్లీలోనితెలంగాణ భవన్ లో నిర్వహించిన బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలలో కూడా ఆయన పాల్గొని అంజలి ఘటించారు ..

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

**హైదరాబాద్ ఏప్రిల్ 5 (వెలుతురు న్యూస్):**
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వాహనాన్ని పోలీసులు శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర మండలం ఆత్కూరు క్రాస్ రోడ్డు వద్ద తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను పోలీసులకు డిప్యూటీ సీఎం పూర్తిగా సహకరించారు. డిప్యూటీ సీఎం వాహనంతో పాటు ఆయన వెంట ఉన్న ఇతర వాహనాలను



సైతం పోలీసులు చెక్ చేశారు. తనిఖీకి సహకరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పోలీసులు ధన్యవాదాలు తెలిపారు.

# సామాజిక సమానత్వంకై పోరాడిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్

### లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు

**సిద్దిపేట ఏప్రిల్ 5 (వెలుతురు న్యూస్):**
భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా సిద్దిపేట లోని బి.జే. ఆర్ చౌరస్తా వద్ద గల బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని కొనియాడారు. అనేక పదవులను చేపట్టి దేశంలో



తనదైన శైలిలో విలక్షణ జాతీయ నాయకునిగా ఎదిగారని ఆయన వెల్లడించారు. ఆయన జీవిత పర్యంతం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని రేపటి పౌరులు ప్రతీ ఒక్కరూ అయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని అయన ఆశయ సాధనకు కృషి చేయాలనీ తుమ్మనపల్లి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జే.ఏ.సి నాయకులు భూపతి రెడ్డి, సామాజిక సమరసతా వేదిక నాయకులు ఏర్రమరాజు రాజేంద్ర ప్రసాద్ బట్, బి.సి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కాజీపేట సత్య నారాయణ, బాల్ నర్సయ్య, శ్రీనివాస్ , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఖమ్మం కరీంనగర్ స్థానాలను

# బిసిలకే కేటాయించాలి

### బిసి రాజ్యాధికార సమితి డిమాండ్

**హనుమకొండ ఏప్రిల్ 5 (వెలుతురు న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ ఖమ్మం కరీంనగర్ స్థానాలను బిసిలకే కేటాయించాలని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేశ్ డిమాండ్ చేసారు. శుక్రవారం హనుమకొండ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో దాసు సురేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ సామాజిక న్యాయ అజెండా ను తెలంగాణలో ఆచరించడం లేదని, సార్వత్రిక ఎన్నికల్లో బిసిలకు సీట్ల కేటాయింపు లో జరుగుతున్న అన్యాయాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.బీసీ దళిత ఉద్యమకారులు , ప్రజాస్వామిక శక్తులు, సివిల్ సొసైటీ మద్దతుతోనే రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ వచ్చింది. దానికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి ఈ వర్గాలను విస్మరిస్తే పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో




మా తీర్పు ను వెల్లడిస్తాం..పాంచ్ న్యాయ్ పేరిట మ్యానిఫెస్టో రిలీజ్ చేస్తున్న కాంగ్రెస్ రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని విస్మరిస్తోందని విమర్శంచారు.

# టిక్కెట్ రద్దు ద్వారా రూ.111 కోట్లు సంపాదించిన నార్త్ వెస్టర్న్ రైల్వే

**న్యూఢిల్లీ ఏప్రిల్ 5 (వెలుతురు న్యూస్):**
దూర ప్రాంతాలకు వెళ్లాలనుకునేవారికి బెస్ట్ ఆప్షన్ గా రైల్వేలు నిలుస్తున్నాయి. చాలా మంది రైలు ప్రయాణం చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుండటంతో రైల్వేలు కిటకిటలాడుతున్నాయి. సీట్లు దొరకని పరిస్థితి. అందుకే స్వస్థలాలకు వెళ్లాలనుకునే వారు రెండు మూడు నెలల ముందు నుంచే టికెట్ బుక్ చేసుకుంటారు. ఇక పండుగలు, సెలవుల సమయాల్లో ఉండే రద్దీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే కొన్ని కొన్ని సార్లు వివిధ కారణాల వల్ల టికెట్ బుక్ చేసుకున్న తర్వాత ప్రయాణం రద్దు అవుతుంది. దీంతో టికెట్ క్యాన్సిల్ చేసుకుంటారు. టికెట్ క్యాన్సిల్ చేసుకునే సమయంలో మన దగ్గర నుంచి రైల్వే కొంత రుసుమును తీసుకుంటుంది. టికెట్ కోసం చెల్లించిన మొత్తంలో పెనాల్టీని తీసుకుని మిగిలిన డబ్బును మనకు ఇస్తుంది. ఇలా ఒక సంవత్సరంలో రైల్వేలకు ఎంత ఆదాయం వస్తుందంటే..ప్రభుత్వానికి రైల్వేలే అతిపెద్ద ఆదాయ వనరు. రైల్వే బడ్జెట్, ఆదాయాలు రెండూ వేల కోట్ల రూపాయలలో ఉంటాయి. టికెట్ బుకింగ్ మాత్రమే కాకుండా టికెట్ క్యాన్సిలేషన్ ద్వారా కూడా రైల్వేలు ఆదాయాన్ని అర్జిస్తున్నాయి.

దేశంలోని మొత్తం 17 జోన్లలో ఈ ఏడాది మార్చి 20 వరకు టిక్కెట్ రద్దు ద్వారా నార్త్ వెస్టర్న్ రైల్వే రూ.111 కోట్లు



సంపాదించింది. దీనిని బట్టి మొత్తం 17 జోన్లకు ఎంత ఆదాయం సమకూరిందో ఊహించుకోవచ్చు.టికెట్ బుక్ చేసుని ప్రయాణం చేయకపోతే రైల్వే ఆ సీటును మరొక ప్రయాణికుడి రిజర్వ్ చేస్తుంది. ఈ రకంగా చేయడం వల్ల రైల్వే రెండు రకాలుగా ఆదాయం సంపాదిస్తుంది. మొదటి ప్రయాణీకుడి నుంచి రద్దు ఛార్జీలు వసూలు చేయడం, రెండో ప్రయాణీకుడి సీటు ద్వారా సైతం ఆదాయాన్ని పొందుతుంది. కొన్ని కారణాల వల్ల రైళ్లు రద్దు అవుతుంటాయి.

ఆ సమయంలోనూ రద్దు ఛార్జీలు మినహాయించి మిగతా నగదును ప్రయాణికుడికి అందిస్తుంది భారతీయ రైల్వే.

# షాడో సిఎంగా కెటిఆర్ అధికార దుర్వినియోగం

### తప్పుచేయకుంటే భుజాలు ఎందుకు తుడుముకుంటున్నారు

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఏప్రిల్5(వెలుతురు):**
కెటిఆర్ తప్పు చేయకపోతే గుమ్మడికాయ దొంగలాగ ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ షాడో సిఎంగా పని చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ రాజకీయాలకు వాడుకున్నారని ఆయన మండిపడ్డారు. గాంధీభవన్‌లో

మీడియాతో మాట్లాడిన ఆయన బిఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చిన్న సమస్య అని ఎందుకు అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా రంగం వారి ఫోన్లు, సొంత పార్టీ ఎమ్మెల్యేల ఫోన్లు, ప్రత్యర్థుల ఫోన్‌లు ట్యాప్ చేశారని ఆయన మండిపడ్డారు. భద్రతకు ఉపయోగించాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను బిఆర్ఎస్



వాళ్లు రాజకీయ లబ్ది కోసం వాడుకొని ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారని, తప్పు చేసిన వారు కటకటాల్లోకి వెళ్తారని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ నిజమని, విచారణలో అన్నీ తెలుతాయన్నారు. కెటిఆర్ తొందర పడుతున్నారన్నారు. ఐపిఎల్ టికెట్లు బ్లాక్‌లో అమ్ముతున్నారని, ఈ విషయాన్ని సిఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరతామన్నారు. తుక్కుగూడ సభకు యువత, నిరుద్యోగులు, యువత తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.


కాంగ్రెస్ మేనిఫెస్టోను తెలంగాణలో క్షేత్ర స్థాయికి ఎన్ఎస్‌యూఐ తీసుకువెళ్తుందన్నారు. ఈనె 8వ తేదీ నుంచి నియోజక వర్గ స్థాయి సభలు ప్రారంభమవుతాయన్నారు. ప్రతిరోజు రెండు నియోజక వర్గాల్లో సభలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలు, ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక ఏం చేయబోతుందన్నది వివరిస్తామన్నారు.

# ఇసికి ఎవ్వరైనా ఫిర్యాదు చేయొచ్చు

### రోజా సాయంత్రం వేళల్లో అందుబాటులో ఉంటాం

### ఎపి ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా

**అమరావతి,ఏప్రిల్5(వెలుతురు):**
ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను ఎవరైనా తమకే నేరుగా అందించవచ్చని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. సీఈవో కార్యాలయంలో ప్రతిరోజూ సాయంత్రం 4-5 గంటల మధ్య ఫిర్యాదులు, వినతులు స్వీకరిస్తామన్నారు. రాజకీయ పార్టీలు, వ్యక్తులు, సంస్థలు ఎవరైనా నేరుగా ఫిర్యాదు చేయొచ్చన్నారు. సెలవు రోజుల్లోనూ సీఈవో కార్యాలయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.47.5 కోట్ల విలువైన నగదు, మద్యం, వెండి, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మీనా వెల్లడించారు. 5.13 లక్షల లీటర్ల మద్యం, పెద్దమొత్తంలో డ్రగ్స్ పట్టుబడినట్లు చెప్పారు. ఎన్నికల్లో పంచేందుకు తీసుకెళ్తున్న ఉచితాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు మీనా వెల్లడించారు. సీజర్లకు సంబంధించి 4337 కేసులు, కోడ్ ఉల్లంఘనలకు సంబంధించి 247 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు



8,681 లైసెన్స్ కలగిన ఆయుధాలను ఆయా పోలీస్ స్టేషన్లలో జమ చేశారని మీనా పేర్కొన్నారు. శుక్రవారం నాడు వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాజకీయ పార్టీలు, సంఘాలు, ఎవరైనా ఎన్నికలకు సంబంధించిన విషయాలపై ఫిర్యాదులు నేరుగా సచివాలయంలో అందచేయాలని తెలిపారు. కార్యాలయ పని దినాలతో పాటు ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా ఫిర్యాదులు ఇవ్వవచ్చని వివరించారు. సమావేశాలు, ఇతర కారణాల వల్ల తాను కార్యాలయంలో అందుబాటులో లేకపోతే అదనపు ప్రధాన ఎన్నికల అధికారులకు, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదులు ఇవ్వవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎప్పటికప్పుడు వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదులు నేరుగా అందజేయవచ్చని అన్నారు. ప్రభుత్వ సెలవు దినాలలో కూడా ఫిర్యాదులను స్వీకరిస్తామని చెప్పారు. సెలవు దినాల్లో ఫిర్యాదు చేయాలంటే సచివాలయంలోని 5వ బ్లాకు (గ్రౌండ్ ఎ÷-లోర్ రూమ్ నెం.129) లో సంప్రదించాలని సీఈసీ ముఖేష్ కుమార్ మీనా సూచించారు.

# కెసిఆర్ అవినీతి సొమ్మును ప్రజలకు పంచుతాం

### కాళేశ్వరంపై సిబిఐ విచారణ కోరుతాం

### విమర్శలకూ ఓ హద్దుండాలన్న మంత్రులు

**హైదరాబాద్,ఏప్రిల్5(వెలుతురు):** కూతురు కల్వకుంట్ల కవిత జైలుకు పోయిందని కేసీఆర్ ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ మీడియా సమావేశంలో కేసీఆర్ వ్యాఖ్యలపై కోమటి రెడ్డి స్పందించారు. కేసీఆర్ ఆస్తులపై విచారణ జరపాలని, ఆయన జైలుకు పోవడం ఖాయమని మంత్రి అన్నారు. కేసీఆర్ ఆస్తులు జప్తు చేసి జనాలకు పంచుతామని చెప్పారు. కాళేశ్వరం అవినీతిపై క్యాబినెట్ తీర్మానం చేసి సీబీఐ ఎంక్వైరీ కోరంతామని అవినీతిపై లెక్క తేల్చుతామని ఆరోపించారు. లక్ష అబద్దాలు ఆడి కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని పాలించారని కోమటి రెడ్డి విమర్శించారు. కుక్కలు, నక్కలు అని మాకు తీట్టొచ్చని కౌంటర్ ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్‌ల గురించి అడిగితే.. తనను శాసనసభ నుంచి బయటకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను తప్పు చేస్తే జైలుకు ఎందుకు పంపలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. తప్పు చేసినట్లు నిరూపిస్తే తానే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని ఆయన తేల్చి చెప్పారు. కేసీఆర్ అవినీతి అక్రమాలకు కాళేశ్వరం పరాకాష్టగా మారిందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అధికారం పోయిందనే ఆవేదనలో కేసీఆర్ ఉన్నారని చెప్పారు.కాంగ్రెస్‌ని కొరికిసంపుతా అంటే ఏంటో కేసీఆర్ చెప్పాలని నిలదీశారు. ఆయన ఇష్టమున్నట్లు మాట్లాడితే తమ క్యాడర్ చూసుకుంటుందని హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని గ్యారంటీలను రాష్ట్రంలో అమలు చేశామని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మిగిలిన గ్యారంటీలను అమలు చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తుక్కుగూడ సభతో సత్తా చాటుతామని అన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు.

# ధర్మం మావైపు..అధర్మం అటువైపు ఉంది

### నేను వైఎస్ బిడ్డను.. ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

### మీరే న్యాయనిర్ణేతలు ..ఎన్నికల ప్రచారంలో షర్మిల

**కడప,ఏప్రిల్5(వెలుతురు):**
తాను వైయస్ఆర్ బిడ్డనని.. వైయస్ఆర్ ఎలా ప్రజలకు అందుబాటులో ఉన్నారో.. అలాగే తానూ ఉంటానని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ప్రజలకు స్పష్టం చేశారు. వైయస్ఆర్ లాగా సేవ చేసే భాగ్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కడప జిల్లాలో న్యాయయాత్రలో భాగంగా ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ ఎన్నికల బరిలో ఓ వైపు వైయస్ఆర్ బిడ్డ, మరోవైపు వైయస్ వివేకా హత్య కేసులో నిందితుడు ఉన్నారన్నారు. ఓ వైపు న్యాయం ఉందని తెలిపారు. ఆ వైపు అధర్మం ఉంది, నా వైపు ధర్మం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆ వైపు అధికారం, నగదు ఉంది, మరి ప్రజలు ఎవరిని గెలిపిస్తారో.. నిర్ణేతలు మీరేనంటూ ఈ సందర్భంగా ప్రజలకు ఆమె సూచించారు. కడప లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వైయస్ షర్మిల బరిలో దిగారు. ఆమెకు ప్రత్యర్థిగా, వైసీపీ అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డి పోటీ చేస్తున్నారు. దీంతో కడపలో రాజకీయం ఆసక్తికరంగా మారింది. మరోవైపు వైయస్ వివేకా హత్య కేసులో వైయస్ అవినాష్ రెడ్డితోపాటు ఆయన తండ్రి వైయస్ భాస్కరరెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దాంతో కడప ఎంపీగా ఎవరు గెలుస్తారనే అంశంపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఇక ఇప్పటికే అంటే... 2014, 2019లో జరిగిన వరుస ఎన్నికల్లో కడప ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డి గెలుపొందారు. అయితే 2019



ఎన్నికల్లో కడప ఎంపీగా వైయస్ షర్మిలను నిలబెట్టేందుకు ఆమె చిన్నాన్న వైయస్ వివేకానందరెడ్డి ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆయన హత్యకు గురయ్యారనే ఓ ప్రచారం అయితే నడుస్తోంది. అయితే కడప ఎంపీగా పోటీ చేయాలని వైయస్ వివేక... చనిపోయే ముందు తనకు సూచించారని చెప్పిన విషయం విధితమే. ఇక కడప ఎంపీ అభ్యర్థులుగా అటు అధికార వైసీపీ, ఇటు పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల, మరోవైపు టీడీపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి బరిలో దిగారు. దీంతో కడప ఎంపీగా ప్రజలు ఎవరిని ఆదరిస్తారనే ఓ చర్చ అయితే జిల్లా వ్యాప్తంగా వాడి వేడిగా నడుస్తోంది.

# అక్కడ పెళ్లి చేసేద్దాం... కలిసివెళ్లి







**ప్రియాంకా చోప్రా – నిక్‌జోన్స్, దీపికా పదుకొనే – రణ్‌వీర్‌సింగ్, ఇషా అంబానీ – ఆకాశ్.... ఇలా ప్రముఖులందరూ డెస్టినేషన్ వెడ్డింగ్ బాట పట్టారు. ఖర్చు పెట్టే సామర్థ్యం ఉన్నవాళ్లందరూ గోవా, జోధ్‌పూర్, ఉదయపూర్, ఇటలీలోని లేక్ కోమో లాంటి రకరకాల చోట్లకు క్యూ కడుతున్నారు. కొత్తగా ఆలోచిస్తే, మీ డెస్టినేషన్ వెడ్డినేషన్‌ను మరింత విభిన్నంగా ప్లాన్ చేసుకోవచ్చు. అలాంటి హార్ట్‌బీట్ పెంచే ఆఫ్‌బీట్ వెడ్డింగ్ డెస్టినేషన్స్‌లో కొన్నిటి గురించి....**

## ఆ ద్రాక్షతోటల్లో...

ఆ ఇద్దరూ కాబోయే దంపతులు. చుట్టూ ఎంతో మంది అతిథులు. సరిగ్గా సూర్యాస్తమయం అవుతోంది. ఆ అరుణ కిరణాలు వారి మీద పడుతున్నాయి. ఈ క్షణం కోసమే వారందరూ ఎదురుచూస్తున్నారు. అప్పుడే ఒకటయ్యారు. అప్పటి నుంచి ఫోటోలు క్లిక్‌మంటూనే ఉన్నాయి. జీవితంలోని ఈ అపురూప ఘట్టానికి ఇంతకుమించిన అందాల వేదిక ఎక్కడ ఉంటుంది? చాలా మంది ఇటలీలోని వైన్‌యార్డులను ఎంచుకుంటారు. అయితే ఎక్కడో విదేశాల దాకా వెళ్లక్కర్లేదు. మహారాష్ట్రలోని నాసిక్‌లోని వైన్‌యార్డ్స్ ఇప్పుడు ఆఫ్‌బీట్ డెస్టినేషన్‌గా ఖ్యాతి చెందాయి. సకల వసతి సౌకర్యాలు ఉంటాయి. వినోదానికి ఏ మాత్రం ఢోకా ఉండదు.

ఎలా వెళ్లాలి: ముంబయి నుంచి 171 కి.మీ. అక్కడ నుంచి అయిదు గంటల ప్రయాణం.

ఖర్చెంత: 500 నుంచి 2000 మంది ఒకేసారి పాల్గొనే అవకాశం ఉంటుంది. మొత్తం రూ. 1,50,000 వసూలు చేస్తారు.

## ట్రైబల్ వెడ్డింగ్!

ఈశాన్య రాష్ట్రాల అందాలకు ఫిదా కాని వారు ఎవరు ఉంటారు చెప్పండి! కాస్త సమయం చిక్కితే ఈ ప్రాంతాలకు వెళ్లాలనుకునేవాళ్లు చాలామంది ఉంటారు. కేవలం పర్యాటకానికే కాదు డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు కూడా మేఘాలయ రాష్ట్రం కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇక్కడే చాలా రిసార్టులు ఈ సౌకర్యం కల్పిస్తున్నాయి. అంతేకాదు ఇక్కడ ట్రైబల్ వెడ్డింగ్ కూడా చేసుకోవచ్చు. ఈ రాష్ట్రంలో కాశీ తెగ వారు అత్యధికంగా ఉంటారు. అక్కడ ఉన్న జైనిటా పర్వతాల మధ్య ఉన్న ఓ చిన్న పల్లెలో ఈ వివాహం చేసుకోవచ్చు. చాలా సింపుల్‌గా ఉంటుంది. వధూవరులిద్దరూ కాశీ తెగవారి దుస్తులు ధరిస్తారు. ఉంగరాలు మార్చుకుంటారు.

ఎలా వెళ్లాలి: మేఘాలయ రాజధాని షిల్లాంగ్ నుంచి డాకి పట్టణం 81 కి.మీ దూరంలో ఉంది.

## సింపుల్..'టు స్టేట్స్' టెంపుల్

అమ్మాయి.... దక్షిణాది రాష్ట్రం తమిళనాడులో పుట్టింది. ఇక అబ్బాయి.... స్వస్థలం పంజాబ్. వీరిద్దరూ కలిసింది ఐఐఎమ్ అహ్మదాబాద్‌లో. ఇద్దరూ ప్రేమలో పడ్డారు. వేర్వేరు నేపథ్యాలు. విభిన్న సంస్కృతులు. నానా తంటాలు పడి పెద్దలను ఒప్పించుకున్నారు. ఇక చివరికి మహాబలిపురం సాగరతీరంలో ఉన్న ప్రఖ్యాత ఆలయంలో పెళ్లి చేసుకున్నారు. ఇది చాలా క్రితం వచ్చిన 'టూ స్టేట్స్' అనే సినిమా కథ. ఈ పెళ్లి సన్నివేశం చాలా ఫేమస్ అయింది. అంతే కాదు ఆ తర్వాత ఆ మహాబలిపురం గుడిలో డెస్టినేషన్ వెడ్డింగ్‌కు డిమాండ్ పెరిగింది. వధూవరులు అక్కడికి దగ్గర్లో ఉన్న రిసార్టులు బుక్ చేసుకొని, ఈ ఆలయంలో వివాహం చేసుకుంటున్నారు.

**ఎలా వెళ్లాలి:** చెన్నై నుంచి 56 కి.మీ దూరంలో ఉంది.

## హిమాలయాల సాక్షిగా.....

అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ పట్టణం ఇప్పుడిప్పుడే పెళ్లి వేడుకలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. ఎప్పటినుంచో హనీమూన్ డెస్టినేషన్‌గా కూడా నూతన వధూవరులకు ఇష్టమైన ప్రదేశం ఇది. హిమాలయ పర్వతాల సోయగాలను వీక్షిస్తూ, ఆ ప్రకృతి ఒడిలో కొత్త జీవితానికి స్వాగతం పలకాలనుకునేవారికి ఇది సరైన ఛాయిస్. పెళ్లి వేడుకల కోసం ఇక్కడ చాలా రిసార్టులు అందుబాటులో ఉన్నాయి.

**ఎలా వెళ్లాలి:** కోలకతా నుంచి రోడ్డు, విమానమార్గాల్లో వెళ్లవచ్చు. గౌహతిలోని లోకనాథ్‌ప్రియ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 480 కి.మీ దూరంలో ఉంది. ఏప్రిల్ నుంచి అక్టోబర్ నెల వరకు ఈ ప్రాంతం పర్యాటకానికి అనువుగా ఉంటుంది.

# ఇసుక కొండల్లో... భయం భయంగా!



దుబాయ్ ఆకాశహర్మ్యాలకే కాదు... ఎడారి యాత్రలకు కూడా ప్రసిద్ధమైనదే. 'ఆకాశాన్ని ముద్దాడాలని తహతహలాడుతున్నాయా!' అన్నట్టు ఉన్నాయి దుబాయ్‌లోని భవన సముదాయాలు. చక్కని పరిశుభ్రమైన నగరం దుబాయ్. విశాలమైన రోడ్లు, ఫ్లై ఓవర్‌లతో అలజడి లేని అరేబియన్ సముద్రతీరాన వెలసిన స్వర్గధామం కొత్త దుబాయ్ నగరం. 'వ్వావ్ దుబాయ్' అనిపించింది తొలిచూపులోనే! హైదరాబాద్ నుంచి దుబాయ్‌కి ప్రయాణం నాలుగు గంటల లోపే!

### మామూలు కార్లకు నో ఛాన్స్!

దుబాయ్ నగరానికి సుమారు 40 కి.మీ. దూరంలో గొప్ప ఎడారి ఉంది. ఎడారి అంటే అంతా పెద్ద ఇసుక కొండలు. మన ప్రాంతంలో చాలాచోట్ల రాతి కొండలు కనిపిస్తాయి. కానీ ఇసుక కొండలు దుబాయ్‌కి ప్రత్యేకం. ఈ ఎడారిలో మన మామూలు నాలుగు చక్రాల కార్లు నడవవు. ఎనిమిది చక్రాలుగల లాండ్ క్రూయిజ్ వంటి భారీ వాహనాలను ఈ సఫారీ యాత్రకు ఉపయోగిస్తారు.

మా అందరి కోసం ఓ ఎనిమిది లాండ్ క్రూయిజ్‌లు ఏర్పాటు చేశారు. తొలిసారిగా ఎడారిలో ప్రయాణమేమో, ఎంతో మధురానుభూతి కలిగిస్తుందనుకున్నాం. తీరా ప్రయాణం మొదలయ్యాక తెలిసింది ఆ పర్యటన ఎంత భయానకమో! ప్రయాణమంతా ఇసుక కొండలు, ఆ పక్కనే వున్న లోయల్లో సుమారు ముప్పై నిమిషాలకు పైగా సాగింది. అక్కడ డ్రైవర్లు చాకచక్యంగా నడపగల సమర్థులే. అయినప్పటికీ ఈ ప్రయాణం సాహసోపేతమైనదనే చెప్పాలి. ఈ యాత్రలో ప్రమాదాలు సర్వసాధారణం అని డ్రైవర్ చెప్పాడు. రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది ఏ మాత్రం సురక్షితం కాదన్నాడు. అపురూపమైన ఆ ఎడారిలో ప్రాణాలు అరచేతిలో ఉంచుకొని, భయం భయంగా ఆ టూర్‌ని ఆస్వాదించాం. డిజర్ట్ సఫారీ యువతకు కూడా అంత క్షేమం కాదు. ఆ ప్రాణాంతకమైన యాత్రను ఇప్పుడు తలుచుకుంటే వెన్నులోంచీ చలి పుట్టుకొస్తోంది. దుబాయ్ వెళ్ళి వచ్చిన వారిని 'అక్కడ సఫారీకి వెళ్ళారా?' అని అడుగుతూ ఉంటారు. సాహస ప్రవృత్తి, ఆరోగ్యం, గుండె ధైర్యం ఉన్నవాళ్ళే ఈ యాత్రకు సిద్ధపడడం మంచిదన్నది నా వ్యక్తిగత అనుభవం ద్వారా వచ్చిన అభిప్రాయం!

# అద్భుతాల గుహ..

**అదొక సున్నపురాతి గుహ. ఆ గుహలోకి అడుగుపెడితే ఆశ్చర్యం కలిగించే అద్భుత నిర్మాణాలు, పిల్లి, సింహం, ఇతర జీవులు విగ్రహాల్లా దర్శనమిస్తూ, కనువిందు చేస్తాయి. అలాగనీ వాటిని ఏ చిత్రకారులు చెక్కలేదు. అవి ప్రకృతి చెక్కిన ఆకృతులు. ఈ గుహ పేరు 'అల్ హుటా'. ఇరవై లక్షల సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ గుహ ఒమన్‌లోనే ప్రసిద్ధి గాంచిన పర్యాటక స్థలం.**

### ఎలా ఏర్పడిందంటే!

వర్షం కురిసినప్పుడు గాలిలోని కార్బన్‌డయాక్సైడ్ కరిగి, కార్బోనిక్ ఆమ్లం ఉత్పత్తి అవుతుంది. కార్బోనిక్ ఆమ్లం ఉన్న నీళ్లు పారడంతో గుహలోని సున్నపురాయి కరిగి విభిన్నమైన ఆకారాలు సహజ సిద్ధంగా ఏర్పడ్డాయి. ఒమన్‌లో ఇలాంటి గుహలు చాలా ఉన్నాయి. అయితే ఏ గుహలో లేని ఆకృతులు అల్ హూటా గుహ సొంతం. కార్బోనిక్ ఆమ్లం వల్ల 100 ఏళ్లలో 100 మిల్లీమీటర్ల సున్నపురాయి కరిగిపోతూ ఉంటుంది. ఈ క్రమంలో ఇక్కడ రాళ్ల దొంతరలు, పరదాల వంటివి ఏర్పడటానికి ఇరవై లక్షల సంవత్సరాలు పట్టింది.



### ఇవీ ఆకర్షణలు:

గుహ లోపల భూమి నుంచి పొడుచుకు వచ్చినట్లుగా ఉండే పెద్ద సింహం, పిల్లి, ఇతర జంతువుల ఆకారాలు, గుహ పై భాగం నుంచి వేలాడుతూ ఉండే రకరకాల వింత రూపాలు, రంగు రంగుల్లో మెరిసిపోయే రాళ్ల వరసలు పర్యాటకులను అమితంగా ఆకట్టుకుంటాయి. ఈ గుహలో 800 మీటర్ల పొడవైన సరస్సు ఉంది. అరుదైన 'గ్యారెబ్యారెఇమియాయి' (బ్లైండ్ ఫిష్)అనే చూపు పూర్తిగా లేని చేపలను ఈ సరస్సులో చూడొచ్చు. గబ్బిలాలు, ఇతర కీటకాలు, మొలస్కాలు, నత్తలు, నీటి పురుగులు కూడా ఉంటాయి.

### ఎలా వెళ్లాలి:

ఒమన్‌లోనే ఎత్తైన జబల్ షామ్స్ పర్వత పరిసర ప్రాంతాల్లో ఉంది అల్ హూటా గుహ. ఒమన్‌లో నిజ్వా, బహ్లా పట్టణాలకు మధ్యన 34 కి.మీ. దూరంలో ఈ గుహ ఉంది. మస్కట్ నుంచి రెండు గంటలు ప్రయాణిస్తే 'అల్ హుటా' గుహ ఉన్న ప్రాంతానికి చేరుకోవచ్చు. అన్నట్టు అరేబియా ద్వీపకల్పంలో పర్యాటకులను అనుమతిస్తున్న, మొదటి, ఏకైక గుహ కూడా ఇదే!

### ముందస్తు బుకింగ్:

సందర్శకులను విద్యుత్ రైల్లో గుహ ప్రవేశ ద్వారం వద్దకు తీసుకెళ్తారు.ఒక గంటలో గుహను చూసి రావడానికి అనుమతిస్తారు. పర్యావరణ శాఖ ఆదేశాల మేరకు రోజుకు 750 మంది పర్యాటకులకు మాత్రమే అవకాశం ఉంటుంది. ముందస్తు టికెట్ బుకింగ్ సౌకర్యం కూడా ఉంది.

### అనుమతించే వేళలు:

మంగళవారం నుంచి ఆదివారం వరకు పర్యాటకులను ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల మధ్య గుహలోకి అనుమతిస్తారు. నాలుగున్నర కిలోమీటర్ల పొడవున్న ఈ గుహలో 500 మీటర్ల దూరం వరకు వెళ్లడానికి వీలుంటుంది. గుహ సమీపంలో అక్కడి భూగర్భశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనలో ఒమన్ చరిత్ర, అల్ హుటా గుహతో పాటు, ఒమన్‌లోని ఇతర గుహల విశేషాలనూ తెలుసుకోవచ్చు.

గుహ పై భాగం నుంచి వేలాడుతూ ఉండే రకరకాల వింత రూపాలు, రంగు రంగుల్లో మెరిసిపోయే రాళ్ల వరసలు పర్యాటకులను అమితంగా ఆకట్టుకుంటాయి. అరుదైన 'గ్యారెబ్యారెఇమియాయి' అనే చూపు పూర్తిగా ఉండని చేపలను ఈ గుహలోని సరస్సులో చూడొచ్చు.

# మంజుమ్మల్ బాయ్స్ ఎక్స్ట్రార్డినరీ ఫిల్మ్

సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్ భాసి ప్రధాన పాత్రలలో చిదంబరం ఎస్ పొదువల్ దర్శకత్వం వహించిన మలయాళ సర్వైవల్ థ్రిల్లర్ 'మంజుమ్మల్ బాయ్స్' ఇండస్ట్రీ హిట్ అయ్యింది. మలయాళంలోనే 200 కోట్లకు పైగా గ్రాస్‌తో ఈ సంవత్సరం ఇండియాలో అత్యధిక వసూళ్లు



సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. పరవ ఫిలింస్ పతాకంపై బాబు షాహిర్, సౌబిన్ షాహిర్, షాన్ ఆంటోని నిర్మించిన ఈ చిత్రం తమిళంలో కూడా మంచి విజయం సాధించింది. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు ప్రేక్షకులకు ముందు ఈ సర్వైవల్ థ్రిల్లర్‌ను తీసుకువస్తోంది. తెలుగు వెర్షన్‌ను నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పిస్తున్నారు. ఏప్రిల్ 6న తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. నిర్మాతలు వివేక్ కూచిభొట్ల , శశిధర్ రెడ్డి, నవీన్ యెర్నేని, నిరంజన్ రెడ్డితో పాటు చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. నిర్మాత వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ.. ట్రెమండస్ సక్సెస్ ని అందుకున్న 'మంజుమ్మల్ బాయ్స్' టీంకి అభినందనలు. తెలుగు రిలీజ్ కి ఆల్ ది బెస్ట్. మైత్రీ శశి గారు ఈ సినిమా రైట్స్ తీసుకున్నామని చెప్పారు. సినిమా గురించి చాలా గొప్పగా వింటున్నాని చెప్పాను. ఈ మధ్య మలయాళం చిన్న సినిమాలు మంచి విజయాలు సాధిస్తున్నాయి. ఎక్కడికి వెళ్ళిన ప్రేమలు, 'మంజుమ్మల్ బాయ్స్' చూశారా అని అడుగుతున్నారు. తెలుగులో కూడా ఇంకా మంచి సినిమాలు వస్తాయి. ఈ సినిమాలని ఆదరిస్తే అటువంటు ధైర్యం మనకీ వస్తుంది. టీం అందరికీ మరోసారి ఆల్ ది బెస్ట్" తెలిపారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ.. ఈ సినిమాని యుఎస్ లో చూశాను. ఎక్స్ ట్రార్డినరీ ఫిలిం. ఈ మధ్య కాలంలో చూసిన బెస్ట్ ఫిలిం. సినిమా యూనిట్ అందరికీ అభినందనలు. ఈ సినిమా ఇప్పటికే 200 కోట్లకు పైగా కలెక్ట్ చేసి బిగ్ హిట్ అయ్యింది. తెలుగు లో కూడా పెద్ద విజయాన్ని సాధిస్తుంది. తెలుగు ప్రేక్షకులందరు ఇష్టపడతారు. విజువల్స్, మ్యూజిక్ ఎక్స్ ట్రార్డినరీ. ఏప్రిల్ 6న సినిమా రిలీజ్ చేస్తున్నాం. తప్పకుండా థియేటర్స్ కి వచ్చి చూడండి. ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

# ఏప్రిల్ 12న 'గామి' స్ట్రీమింగ్

తెలుగువారికే కాదు అన్ని భాషల వారికి వైవిధ్యమైన కథలను అందించడంలో ముందు ఉంటుంది ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను మరో కొత్త సినిమాతో పలకరించటానికి సిద్ధమైంది. ఆ చిత్రమే 'గామి'. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రధానపాత్రలో నటించారు. ఆయన ఇప్పటి వరకు చేసిన సినిమాలకు భిన్నంగా, వైవిధ్యమైన కథాంశంతో 'గామి' సినిమా తెరకెక్కింది. విధ్యాధర్ కాగిత దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ మార్చి 8న థియేటర్స్‌లో విడుదలై సూపర్బ్ రెస్పాన్స్‌ను రాబట్టకుంది. ఈ సూపర్ హిట్ చిత్రాన్నిఉగాది సందర్భంగా జీ 5 ఏప్రిల్ 12 నుంచి తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ చేయనుండటం విశేషం. హరిద్వార్‌లో ఉండే అఘోరా శంకర్ (విశ్వక్ సేన్) వింత సమస్యతో బాధపడుతుంటాడు. అందుకనే అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లడు. కానీ కొన్ని పరిస్థితుల కారణంగా శంకర్ తనున్న ప్రదేశాన్ని వీడి తన సమస్యకు పరిష్కారాన్ని వెతుక్కుంటూ కాశీకి వెళతాడు. అక్కడ తన సమస్యకు పరిష్కారం దొరికే చోటు హిమాలయాలు అని తెలుస్తుంది. అక్కడ 36 ఏళ్లకు అరుదుగా దొరికే మాలి పత్రాలు కోసం శంకర్ అన్వేషిస్తూ బయలుదేరుతాడు. అదే సమయంలో అతనికి డాక్టర్ జాహ్నవి పరిచయం అవుతుంది. ఈ ప్రయాణంలో శంకర్ మనసులో చిత్ర విచిత్రమైన ఆలోచనలు, కలలు వస్తుంటాయి. ఓ పల్లెటూరుల్లో ఉండే దేవదాసి ఉమ, ఓ ప్రయోగశాలలో చిక్కుకుని తప్పించుకోవాలనుకునే ఓ యువకుడు కనిపిస్తుంటారు. అసలు వాళ్లకు శంకర్‌కు ఉన్న సంబంధం ఏంటి? శంకర్ సమస్య ఏంటి? తన సమస్యకు శంకర్ పరిష్కారం కనుక్కున్నాడా? అనే విషయాలను దర్శకుడు తెరకెక్కించిన తీరు అభినందనీయం.




# 7న చెన్నైలో ఘనంగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ సిల్వర్ జూబ్లీ ఉగాది పురస్కారాలు

ఏటా ఉగాది పురస్కారాలు అందిస్తూ చెన్నైలో తెలుగు వారి కీర్తిని చాటుతున్న శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఈ ఏడాది సిల్వర్ జుబ్లీ ఉగాది పురస్కారాలు అందించబోతోంది. ఈ సంస్థ స్థాపించి పాతికేళ్ల అవుతుంది. ఈ నెల 7వ తేదీన చెన్నైలోని మ్యూజిక్ అకాడెమీలో సిల్వర్ జుబ్లీ ఉగాది పురస్కారాల కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమ వివరాలు హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఇస్తున్నాం. అలాగే నిర్మాత ఆదిత్య రామ్ గారికి విశిష్ట ఉగాది పురస్కారం, రవి ప్రసాద్ యూనిట్ అధినేత చంగయ్య గారికి లైఫ్ టైమ్ అఛీవ్ మెంట్ అవార్డ్ ఇవ్వబోతున్నాం. జనవరి నుంచి డిసెంబర్ వరకు రిలీజైన తెలుగు సినిమాల్లో మన తెలుగుదనం ఉట్టిపడేలా ఉన్న చిత్రాలకు పురస్కారాలు ఇస్తాం. ఈ కార్యక్రమానికి తెలంగాణ నుంచి మంత్రి జూపల్లి కృష్ణారావు అతిథిగా



కమిటీ మెంబర్స్ వివరించారు.

శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు బేతిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. చెన్నై మహానగరంలో తెలుగు వారి ఘన కీర్తిని చాటుతూ పాతిక సంవత్సరాలుగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాలు అందిస్తున్నాం. 1998, నవంబర్ 21వ తేదీన ఈ అవార్డ్స్ ప్రారంభించాం. శ్రీ కళా సుధ తెలుగు అసోసియేషన్ స్థాపించి ఇరవై ఐదేళ్లు పూర్తయింది. ఉగాదికి రెండు రోజుల ముందే ఈ నెల 7వ తేదీన సాయంత్రం 5 గంటల నుంచి చెన్నై మ్యూజిక్ అకాడెమీలో ఈ కార్యక్రమం నిర్వహిస్తాం. ఈ సందర్భంగా సావనీర్ రిలీజ్ చేయబోతున్నాం. క్రోధి నామ సంవత్సరం ఉగాది రోజున మహిళా రత్న పురస్కారం, ఒక నటి, దర్శకుడికి బాపు రమణ పేరు మీద బాపుబొమ్మ అవార్డ్ పాల్గొంటారు. సభాధ్యక్షుడిగా మండలి బుద్ద ప్రసాద్ గారు వ్యవహరిస్తారు. అన్నారు. నిర్మాత ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. ఒకప్పుడు మద్రాసు రాష్ట్రంలోనే మన తెలుగు వాళ్లంతా కలిసి ఉండేవాళ్ళం. పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా విడిపోయింది. అయినా మనకు సాంస్కృతిక రాజధాని మద్రాస్ అనే అనుకోవాలి. కలకత్తాలో సినిమా పుట్టినా అక్కడి నుంచి ముంబై, షోలాపూర్ నుంచి మద్రాసు చేరింది. మద్రాసులో తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ, ఒరియా సినిమాలు కూడా రూపొందేవి. అలాంటి మద్రాసు నగరంలోని మ్యూజిక్ అకాడెమీలో పాతికేళ్లుగా కళాసుధ అవార్డ్స్ నిర్వహించడం గొప్ప విషయం. ఈ సంస్థ మన సినిమాలకు ఉగాది పురస్కారాలు ఇస్తూ ఎంతో ప్రోత్సాహం అందిస్తోంది.



## డైరెక్టర్ పరశురామ్ లేకుంటే

# "ఫ్యామిలీ స్టార్" లేదు

- విజయ్ దేవరకొండ

సినిమా అనేది డైరెక్టర్ విజన్ అని నమ్మే హీరో విజయ్ దేవరకొండ. అందుకే నిన్న జరిగిన ఫ్యామిలీ స్టార్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో దర్శకుడు పరశురామ్ పై ప్రశంసలు కురిపించారు. పరశురామ్ లేకుంటే ఫ్యామిలీ స్టార్ సినిమా లేదని చెప్పారు విజయ్. దూలపల్లి మైసమ్మగూడలోని నరసింహారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ లో నిర్వహించిన ఈ ప్రీ రిలీజ్ వేడుకలకు పెద్ద సంఖ్యలో స్టూడెంట్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా

హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ – ఫ్యామిలీ స్టార్ నా కెరీర్ లో ఒక ఇంపార్టెంట్ మూవీ. పరశురామ్ నాకు ఈ కథ చెప్పినప్పుడు మా నాన్న గుర్తుకువచ్చాడు. ఈ సినిమాలో నా పర్ ఫార్మెన్స్ నెక్ట్ లెవెల్ అని పరశురామ్ అంటున్నాడు. కానీ నేను చేసిన పర్ ఫార్మెన్స్ కు మొత్తం క్రెడిట్ పరశురామ్ కే ఇవ్వాలి. ఈ సినిమాకు హార్ట్ అండ్ సోల్ పరశురామ్. ఆయన లేకుంటే ఫ్యామిలీస్టార్ సినిమానే లేదు. ఈ సినిమాకు ఎన్ని అవార్డ్స్ వచ్చినా ఆ క్రెడిట్ అంతా పరశురామ్ కే దక్కుతుంది. అన్నారు.

పరశురామ్‌తో కలిసి గీత గోవిందం అనే బ్లాక్ బస్టర్ మూవీ చేశారు విజయ్. ఇప్పుడు ఫ్యామిలీ స్టార్ మీద కూడా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ నెల 5వ తేదీన వరల్డ్ వైడ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది ఫ్యామిలీ స్టార్.



# 'స్వయంభూ'లో జాయిన్ అయిన నభా నటేష్



'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకున్న నిఖిల్ నటిస్తున్న 'స్వయంభూ' ప్రస్తుతం దేశంలోని క్రేజీ ప్రాజెక్టలలో ఒకటి. లెజెండరీ యోధుడిగా నటిస్తున్న నిఖిల్ పాత్ర కోసం ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్ , గుర్రపు స్వారీలో ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న 'స్వయంభూ' నిఖిల్ 20వ చిత్రం. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. స్వయంభూ టాప్-క్లాస్ టెక్నికల్, ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌తో రూపొందుతోంది.

ఈ చిత్రంలో సంయుక్త ఒక కథానాయికగా నటిస్తోంది. ఆమె తన పాత్ర కోసం శిక్షణ కూడా తీసుకుంది. మేకర్స్ ఈరోజు ఒక పెద్ద అప్‌డేట్‌తో వచ్చారు. చేతికి గాయమైన నభా నటేష్ మళ్లీ వర్క్ లో చేరారు. ఈ మాస్టర్‌పీస్‌లో ఒక మహిళా ప్రధాన పాత్రను పోషించడానికి ఆమె బోర్డులోకి వచ్చారు. మేకర్స్ ఆమె లుక్ ని రివిల్ చేశారు. నభా గాయం నుంచి కోలుకుని టీంలో చేరినట్లు వీడియోలో ప్రజెంట్ చేశారు. ఈ పాత్ర కోసం ఆమె ట్రాన్స్ ఫర్మేషన్ అద్భుతంగా వుంది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో, చీరలో నగలతో ఆమె యువరాణిలా కనిపిస్తోంది. నిఖిల్ కూడా వీడియోలో ఆమె లుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు. ఈ చిత్రంలో నభా నటేష్ కీలకమైన, శక్తివంతమైన పాత్రను పోషిస్తోంది. అది పోస్టర్‌లో ఆమె గెటప్, లుక్‌లలో స్పష్టంగా కనిపిస్తుంది. ఆమె పాత్రకు పర్ఫెక్ట్ ఛాయిస్.

### కీలక వడ్డీ రేట్లను ప్రకటించిన
# భారతీయ రిజర్వ్ బ్యాంకు

#### రెపో రేటును 6.5 శాతంగా కొనసాగింపు :ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్



**ముంబై ఏప్రిల్ 5 (వెలుతురు న్యూస్):** భారతీయ రిజర్వ్ బ్యాంకు ఇవాళ కీలక వడ్డీ రేట్లను ప్రకటించింది. ఏడవ సారి కూడా రెపో రేటును మార్చలేదు. రెపో రేటును 6.5 శాతంగా కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. రెపో రేటు యథాతథంగా ఉంచేందుకు ద్రవ్య పరపతి కమిటీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆర్థిక వృద్ధి గాడిలో పడిందన్నారు. అన్ని అంచనాలను దాటి వేస్తున్నామన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ద్రవ్యోల్బణం 5.1 శాతంగా ఉందన్నారు. డిసెంబర్ 5.7 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం రెండు నెలల్లోనే 5.1 శాతానికి తగ్గినట్లు ఆయన చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తీసుకువచ్చే ప్రక్రియలు కొనసాగుతున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. జీడీపీ అంచనాల గురించి కూడా శక్తికాంత్ దాస్ కీలక ప్రకటన చేశారు. 2024-25 సంవత్సరానికి చెందిన జీడీపీ వృద్ధి రేటు 7 శాతంగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. రిస్కలన్నీ ప్రస్తుతం సమతుల్యంగా ఉన్నట్లు ఆయన చెప్పారు.

### తీహార్ జైలులో కవితను ప్రశ్నించేందుకు
# సీబీఐకి కోర్టు అనుమతి

**న్యూ ఢిల్లీ ఏప్రిల్ 5 (వెలుతురు న్యూస్):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను విచారించేందుకు దర్యాప్తు సంస్థ సీబీఐకి రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. వచ్చే వారం సీబీఐ అధికారులు జైలులో కవితను ప్రశ్నిస్తారు. జైలు లోనికి ల్యాప్ టాప్, స్టేషనరీ తీసుకొచ్చేందుకు సీబీఐ అధికారులకు కోర్టు అనుమతి ఇచ్చింది. కవితను ప్రశ్నించే ఒక రోజు ముందు జైలు అధికారులకు సీబీఐ సమాచారం ఇవ్వాలని కోర్టు సూచించింది. మహిళా కానిస్టేబుల్ సమక్షంలో ప్రశ్నించాలని సీబీఐ అధికారులకు స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. బెయిల్ ఇవ్వాలని కవిత కోర్టును ఆశ్రయించారు.

### పురుషుల్లో ఏకంగా
# 62 శాతం తగ్గిన స్పెర్మ్ కౌంట్

#### స్పెర్మ్ నాణ్యత కూడా 51 శాతానికి పడిపోయిందన్న పరిశోధకులు

**హైదరాబాద్ ఏప్రిల్ 5(వెలుతురు న్యూస్):** పెళ్లయి ఏళ్లు గడుస్తున్నా చాలా మంది తల్లిదండ్రులు కాలేకపోతున్నారు. దీనికి కారణం పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ తగ్గిపోవడమేనని తాజా సర్వే ఒకటి తేల్చింది. భారత్ తో పాటు ప్రపంచవ్యాప్తంగా 53 దేశాలకు చెందిన పురుషులు ఇదే సమస్యను



ఎదుర్కొంటున్నారని హ్యూమన్ రీప్రొడక్షన్ సంస్థ తాజా సర్వేలో తేలింది. ఈమేరకు 1973 నుంచి 2018 మధ్య కాలంలో 223 పత్రికలు, మ్యాగజైన్స్ కథనాల ఆధారంగా ఈ సర్వే నిర్వహించినట్లు 'హ్యూమన్ రీ ప్రొడక్షన్ సంస్థ' వెల్లడించింది. కౌంట్ పడిపోవడమే కాదు, నాణ్యత కూడా తగ్గిందని ఈ సంస్థ తెలిపింది. కౌంట్ విషయానికి వస్తే 62.3 శాతానికి తగ్గగా.. నాణ్యత 51.6 శాతానికి పడిపోయిందని వెల్లడించింది. 53 దేశాలకు చెందిన 57 వేల మంది పురుషుల నుంచి సేకరించిన శాంపిల్స్ ను పరీక్షించి ఈ వివరాలను కనుగొన్నట్లు తెలిపింది. దీనికి పలు కారణాలు ఉన్నప్పటికీ ప్రధానమైంది జీవనశైలిలో మార్పులేనని పరిశోధకులు వెల్లడిస్తున్నారు. జీవనశైలిలో మార్పులు, ఒత్తిడి, టెన్షన్, ఆహారం.. తదితరాలు అన్నీ కలిసి పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ పడిపోవడానికి కారణమవుతున్నాయని వివరించారు. ముందు ముందు ఈ సమస్య మరింత తీవ్రం కావొచ్చని హెచ్చరించారు. ఆహారంతో పాటు జీవనశైలిలో తగిన మార్పులు చేసుకోకుంటే తప్ప సంతానభాగ్యానికి నోచుకోలేరని 'హ్యూమన్ రీ ప్రొడక్షన్ సంస్థ' హెచ్చరించింది.

### ఎండల వేడితో అల్లాడుతున్న వారికి
# వాతావరణ శాఖ తీపి కబురు

#### ఏప్రిల్ 7వ నుండి నుంచి 9 వరకు వర్ష ప్రభావం

**హైదరాబాద్ ఏప్రిల్ 5(వెలుతురు న్యూస్):** గత కొన్నిరోజుల నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం 9 అయ్యిందంటే చాలు ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. అత్యవసరం అయితేనే బయటకు వస్తున్నారు. ఎండల వేడితో అల్లాడుతున్న వారికి హైదరాబాద్ వాతావరణ శాఖ తీపి కబురు తెలియజేసింది. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని చోట్ల వర్షాలు కురుస్తాయని చల్లని సమాచారం ఇచ్చింది.ఆదివారం (ఏప్రిల్ 7వ తేదీ) నుంచి మంగళవారం వరకు వర్ష ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఏప్రిల్ 8 సోమవారం రోజున ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రం భీమ్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాలలో వర్ష ప్రభావం ఉండనుంది. ఆ మరుసటి రోజు కామారెడ్డిలో వర్షం కువనుందని పేర్కొంది. వర్షమే కాదు ఉరుములు, మెరుపులు, పిడుగులు కూడా పడతాయని వాతావరణ శాఖ తెలిపింది.



#### హైదరాబాద్‌లో మాత్రం నో

మూడు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురవవు. కొన్ని చోట్ల మాత్రమే వర్ష ప్రభావం ఉంటుంది. రాజధాని నగరం హైదరాబాద్‌లో వర్ష ప్రభావం లేదు. మిగతా చోట్ల వర్షం పడటంతో ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. గురువారం నాడు హైదరాబాద్‌లో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నల్గొండలో 43.5 డిగ్రీల టెంపరేచర్ రికార్డయ్యింది.

# మార్పు కోరుకుంటున్న ప్రజలు

#### కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి విజయం
#### బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి వెల్లడి





**ఏలూరు,ఏప్రిల్5(వెలుతురు):** రాష్ట్ర ప్రజలందరూ మార్పును ఆకాంక్షిస్తున్నారని.. మే 13న జరిగే ఎన్నికలతో ఆ మార్పు వస్తుందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులందరికీ ప్రజలు ఓటు వేసి గెలిపించాలన్నారు. దేవాదాయ శాఖకు సంబంధించిన ఉద్యోగులను ఎన్నికల విధుల్లో ఉపయోగించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రస్తుతం ఉత్తరాయణం వచ్చిందని.. దీనిలో పండుగలు ఎక్కువగా ఉంటాయన్నారు. దేవాదాయ శాఖ ఉద్యోగులను ఎన్నికల విధుల్లో వాడుకుంటే భక్తులు ఇబ్బందులు పడతారన్నారు. దేవాదాయ శాఖ ఉద్యోగులను ఎన్నికల విధులకు వాడకుండా భక్తుల సేవలో మాత్రమే ఉపయోగించేలా చూడాలని ఎలక్షన్ కమిషన్‌ను పురందేశ్వరి కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం లోక్‌సభ కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి శుక్రవారం తను పోటీ చేస్తున్న పార్లమెంటు స్థానానికి వచ్చారు. ఆమె 8వ తేదీ వరకూ అక్కడే ఉండనున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ద్వారకాతిరుమల చేరుకుని అక్కడ వేంకటేశ్వరస్వామికి పూజ నిర్వహించారు. తరవాత రాజమహేం ద్రవరం చేరుకుని వివిధ వర్గాలతో సమావేశమవుతారు. 6వ తేదీన ఉదయం 10.30 గంటలకు పార్ల మెంటరీ పార్టీ ఆఫీసును ప్రారంభిస్తారు.

ఏవీ అప్పా రావు రోడ్డు చివరలో పాత ఎస్పీ ఆఫీసుకు ఎదురుగా 2014లో మాగంటి మురళీమోహన్ ఆఫీసుగా నిర్వహించిన భవనాన్నే పురందేశ్వరి తీసుకున్నారు. దీని ప్రారంభానికి అసెంబ్లీ అభ్యర్థులు, పార్టీ నాయకులు హాజరవుతారు. తర్వాత బీజేపీ కార్యకర్తలతో మాట్లాడ తారు. 7వ తేదీన 10.30 గంటలకు రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గం బీజేపీ, టీడీపీ, జనసేన నాయ కులతో సమావేశం నిర్వహిస్తారు.

4 గంటలకు రాజ మహేంద్రవరం రూరల్ మీటింగ్, 8న ఉదయం 10.30 గంటలకు రాజానగరంలో రాజానగరం అసెంబ్లీ మీటింగ్, సాయంత్రం కొవ్వూరు నియోజకవర్గ సమావేశం నిర్వహిస్తారు.

# ఏనుగుల సంచారంతో ఆందోళన

#### ఇద్దరి మృతితో ప్రజల్లో భయాలు
#### ఏనుగు కోసం రంగంలోకి ప్రత్యేక దళం

**కుమురంభీం ఆసిఫాబాద్,ఏప్రిల్5(వెలుతురు):** జిల్లాలో ఏనుగుల సంచారం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే గత రెండు రోజుల్లో ఏనుగుల దాడిలో ఇద్దరు మృతి చెందగా.. శుక్రవారం మరో ఏనుగు సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మురళిగూడ ములసమ్మగుట్ట ఏరియాలో సంచరిస్తుండగా.. స్థానికులు ఆ దృశ్యాలు చిత్రీకరించారు. దీంతో మురళిగూడ, పాపన్నపేట్, తలాయి, కమ్మర్గాం, నందిగాం, గంగానది ఒడ్డున ఉన్న మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. అటవీ ప్రాంతంలో 60 మంది ప్రత్యేక బృందంతో గజ రాజం ఆచూకీ కోసం గాలిస్తున్నారు. గజరాజుల ఆకలి తీర్చేందుకు అరటి పండ్లు, పుచ్చకాయలు అందుబాటులో ఉంచారు. ఏనుగును ప్రాణహిత నది మీదుగా మహారాష్ట్ర వైపు మళ్లించేందుకు చర్యలు చేపట్టారు. కాగా, జిల్లాలో



ఏనుగులు స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఏనుగులు పంటలు నాశనం చేస్తూ.. కనిపించిన వారిపై దాడి చేస్తున్నాయి. బుధవారం సాయంత్రం పొలానికి వెళ్లిన అల్లూరి శంకర్ అనే రైతును ఏనుగులు తొక్కి చంపేశాయి. అలాగే, పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కారు పోచయ్య(50)అనే రైతు గురువారం ఉదయం పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. కరెంటు మోటార్ వేస్తున్న క్రమంలో అతనిపై ఏనుగులు దాడి చేశాయి. దీంతో పోచయ్య స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేయగా.. అటవీ అధికారులు వివరాలు సేకరించారు. ఏనుగుల గుంపును అటవీ ప్రాంతంలోకి పంపేందుకు చర్యలు చేపట్టారు.

# చంద్రబాబు ఉచ్చులో చిక్కుకున్న షర్మిల

#### వైఎస్సార్‌సీపీ మహిళా నేత వాసిరెడ్డి పద్మ

**అమరావతి,ఏప్రిల్5(వెలుతురు):** వైఎస్ కుటుంబంలో చిచ్చు పెట్టాలని ప్రయత్నిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మహిళా నేత వాసిరెడ్డి పద్మ మండిపడ్డారు. చంద్రబాబు ఉచ్చులో, కాంగ్రెస్ పన్నాగంలో షర్మిల చిక్కుకున్నారని విమర్శించారు. హంతకుడు అంటూ వైఎస్ అవినాష్‌రెడ్డిపై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. షర్మిలకు కోర్టుల మీద, వ్యవస్థల మీద నమ్మకం లేదా అంటూ ప్రశ్నించారు. వైఎస్ వివేకా హత్యలో జరుగుతున్న రాజకీయాలను కడప ప్రజలు గమనిస్తున్నారన్నారు. షర్మిల తన బుర్రలో ఏది తోస్తే అది మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు వాసిరెడ్డి పద్మ. చంద్రబాబు తన రాజకీయంలో షర్మిలను పావుగా వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన చట్టంలో ప్రత్యేక హోదాను కాంగ్రెస్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. షర్మిల ఎన్ని విషయాల్లో యూటర్న్ తీసుకున్నారో ప్రజలందరికీ తెలుసని అన్నారు. ప్రజలకు ఆమె సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ర్మిల తీరు చూస్తుంటే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని మండిపడ్డారు. సీఎం జగన్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ముందు కాంగ్రెస్ పార్టీ దోషిగా మిగిలిందని, ఏపీ ప్రజలకు ఆ పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత ఎజెండాతో వైఎస్ జగన్‌పై నిందలు వేస్తున్నారన్న వాసిరెడ్డి పద్మ.. తమ ముఖ్యమంత్రిని కాపాడుకోవడానికి ఏపీ ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.



కోర్టు పరిధిలో ఉన్న అంశాలను షర్మిల మాట్లాడుతున్నారు. తీర్పు, శిక్ష ఈవిడే వేసేస్తున్నారు. ఇది తీవ్రమైన అంశం. విచారణలో ఉన్న అంశాలపై ఇంత రాజకీయం చేయడం సరికాదు. కడప ప్రజలు అమాయకులు...అజ్ఞానులు కాదు. వైఎస్ కుటుంబాన్ని విడదీయాలని జరుగుతున్న కుట్ర కడప ప్రజలకు కొత్త కాదు. షర్మిల సానుభూతి రాజకీయాలు చేస్తున్నారు. వైఎస్ వివేకానందను ఓడించడానికి చేసిన కుట్రలు మరిచిపోయారా?. ఆ రోజు కుట్రలు చేసిన వారు ఈ రోజు మీ పక్కన ఉండి మాట్లాడుతున్నారు

ఏం సాధించడానికి మీరు ఈ ఎన్నికల్లో పోటీచేస్తున్నారు .రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించింది కాంగ్రెస్. రాష్ట్రం అన్యాయం అయిపోవడానికి కారణం కాంగ్రెస్ కాదా?. విభజన హామీలు గాలికి వదిలేసింది కాంగ్రెస్ కాదా?. ఏపీకి కాంగ్రెస్ అన్యాయం చేసిందని గతంలో మీరు మాట్లాడలేదా?. ఇప్పుడెందుకు యూటర్న్ తీసుకున్నారు. ప్రజలకు షర్మిల సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో మీరు పార్టీ ఎందుకు పెట్టారు. ఎందుకు మూసేశారు?.ఏపీకి నష్టం జరిగినా తెలంగాణ కోసం ప్రాణాలర్పిస్తామన్నారు. తెలంగాణలో నాయకులను వాడుకుని మోసం చేశారు. ఏపీ ప్రజలకు వ్యతిరేకంగా నిలబడాలని ఆరోజు ఎందుకు అనుకున్నారు?. ఏపీ ప్రజల కోసం ఈరోజు ఎందుకు వస్తున్నారు? చంద్రబాబును మించిన ఊసరవెల్లిలా షర్మిల మారుతున్నారు. చంద్రబాబు కంటే ఎక్కువ యూటర్న్లు తీసుకుంటున్నారు. మీ యూటర్న్‌ల వెనుక మీ ఉద్దేశ్యమేంటి?. ఎన్నికల్లో గెలిస్తే ఏం చేస్తారో కడప ప్రజలకు చెప్పండి. షర్మిల ప్రచారం పూర్తిగా ఎన్నికలకు విరుద్ధం. కచ్చితంగా ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం' అని వాసిరెడ్డి పద్మ పేర్కొన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్రం విధ్వంసం

#### గొడ్డలి గుర్తు పెట్టుకుంటే సరిపోతుంది
#### నరసాపురంలో ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు

**భీమవరం,ఏప్రిల్5(వెలుతురు):** సీఎం జగన్ తన ఎన్నికల గుర్తుగా గొడ్డలిని పెట్టుకోవాలని తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎద్దేవా చేశారు.5 ఏళ్ల జగన్ పాలనలో ఏమైనా సాధించారా అని ప్రశ్నించారు. యువకుల జీవితాలను అంధకారం చేశారని మండిపడ్డారు. ఆయన పాలనలో అన్ని వర్గాలు నాశనం అయ్యాయని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు నరసాపురంలో ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు పాల్గొని సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ రివర్స్ పాలనలో రాష్ట్రం రివర్స్ అయ్యిందని ధ్వజమెత్తారు. ఏ ప్రభుత్వం అయినా ఆదాయం పెంచి ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలన్నారు. గోదావరి అనగానే గుర్తుకొచ్చేది దేశానికి అన్నం పెట్టే అన్నదాత అని చెప్పారు. అటువంటి అన్నదాత ఈ రోజు ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్వా రంగాన్ని జగన్ సంక్షోభంలో పెట్టారని.. కరెంటు ఛార్జీలు పెంచారని విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అక్వా రంగానికి




పూర్వవైభవం తీసుకువస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అక్వాకి యూనిట్‌కు రూ.1.50లకే కరెంట్ ఇస్తామన్నారు. అన్నదాతను ఆదుకుంటామని.. రైతును రాజును చేస్తామని చెప్పారు. రైతు నష్టపోతే ఆ దేశం బాగుపడదన్నారు. రాజకీయం అంటే వ్యాపారం కాదని సేవాభావం అన్న వ్యక్తి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అని చెప్పారు. వైసీపీ విముక్త రాష్ట్రంగా చేయాలనే నినాదంతో పవన్ ముందుకు వచ్చారని తెలిపారు. వైసీపీ ఫ్యాన్ అరిగిపోయిందని తిరిగే పరిస్థితి లేదని.. తిరగని ఫ్యాన్‌ను ముక్కలు ముక్కలుగా చేయాలని చంద్రబాబు సెటైర్లు గుప్పించారు. ఇదిలావుంటే చంద్రబాబును కలిసేందుకు ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు పాలకొల్లు చేరుకున్నారు. పూలపల్లి వద్ద సన్నిహితులతో రఘురామ సమాలోచనలు సాగిస్తున్నారు. మరో రెండు గంటల్లో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నానని స్పష్టం చేశారు. తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమిలో అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రకటించారు. తాను పోటీ చేసేది ఎమ్మెల్యే, ఎంపీగానో తెలీదని రఘురామ చెప్పారు.

# ఉప్పల్ మ్యాచ్ వీక్షించిన సిఎం రేవంత్

#### హాజరైన పలువురు సినీ సెలబ్రిటీలు

**హైదరాబాద్,ఏప్రిల్5(వెలుతురు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ మైదానంలో సరదాగా ఐపిఎల్ మ్యాచ్ తిలకించారు. పలువురు సెలబ్రిటీలు కూడా మ్యా వీక్షించేందుకు వచ్చారు. ఐపిఎల్ మ్యాచ్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ను ఆయన వీక్షించారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేశ్ కూడా ఈ మ్యాచ్ చూసేందుకు శుక్రవారం ఉప్పల్ మైదానానికి వచ్చారు. ఈ క్రమంలో వీరిద్దరు కలిసి మ్యాచ్‌ను వీక్షిస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఉప్పల్ క్రీడా మైదానంలో సీఎం రేవంత్ రెడ్డి సందడి చేశారు. హైదరాబాద్- చెన్నై మధ్య జరుగుతోన్న ఐపీఎల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేశారు. కుటుంబంతో కలిసి ఆయన మ్యాచ్‌ను తిలకిస్తున్నారు. రేవంత్ రెడ్డిని చూసిన క్రికెట్ అభిమానులు సీఎం.. సీఎం.. అంటూ కేరింతలు కొట్టారు. అలాగే, ప్రముఖ సినీ నటులు చిరంజీవి, వెంకటేశ్, బ్రహ్మానందం, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, పట్నం సునీతా రెడ్డి పాటు పలువురు ప్రముఖులు మ్యాచ్ తిలకిస్తూ కనిపించారు. మ్యాచ్‌కు అభిమానులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఇరు జట్ల ఫ్యాన్స్ పోటాపోటీగా తరలి రావడంతో స్టేడియం అంతా ఆరెంజ్, పసుపు రంగులమయమైంది. కాగా సీఎం రేవంత్ రెడ్డి రోజువారీ కార్యక్రమాల్లో చాలా చాలా బిజీగా ఉంటారనే విషయం తెలిసిందే. క్షణం తీరికలేని షెడ్యూల్ ఉంటుంది. అయితే ఐపీఎల్‌లో కీలక జట్టు అయిన చెన్నై



సూపర్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ తలపడుతున్న నేపథ్యంలో కాస్త ఆట విడుపుగా రేవంత్ రెడ్డి క్రికెట్ మ్యాచ్‌ను చూస్తున్నారు. కాగా సీఎంలు ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించడం ఇదే తొలిసారి కాదు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఐపీఎల్ మ్యాచ్‌లను వీక్షించిన విషయం తెలిసిందే.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com